మార్పు కోసం సిపిఐ పోరాటం...



4లో..


www.bhadradrinews.com

# భద్రాద్రి న్యూస్

తెలుగు దినపత్రిక

Bhadradrinews Telugu Daily


గ్రామాలను ముంచెత్తుతున్న బెల్ట్ షాపులు



5వ పేజీల్లో


హైదరాబాద్, సంపుటి : 4 సంచిక: 186, శుక్రవారం 7-8-2026 ఎడిటర్ : చెంగపొంగు సైదులు పేజీలు : 6 వేల : 5

Published from Khammam,Circulated by Hyderabad, Karimnagar, adilabad, Nizamabad, Warangal, Nalgonda, Mahabubnagar, Khammam


## తెలంగాణలో
# కొత్త రేషన్ కార్డులు

**ఆగస్టు 15న రేవంత్ రెడ్డి చేతుల మీదుగా పంపిణీ**

**సంగారెడ్డిలో లాంఛనంగా ప్రారంభించనున్న ముఖ్యమంత్రి**

**అన్ని నియోజకవర్గాల్లో ఏకకాలంలో పంపిణీ కార్యక్రమం**

**డెబిట్ కార్డు సైజులో బార్‌కోడ్‌తో రానున్న కొత్త కార్డులు**



**హైదరాబాద్, ఆగస్టు 6 :**

సైబర్ నేరాల నియంత్రణలో తెలంగాణ రాష్ట్రం దేశంలోనే అగ్రస్థానంలో నిలిచింది. ప్రధానమంత్రి కార్యాలయం (పీఎంవో) 'ప్రగతి' సమీక్షలో భాగంగా దేశవ్యాప్తంగా నిర్వహించిన మూల్యాంకనంలో ఈ విషయం వెల్లడైంది. కేంద్ర హోం మంత్రిత్వ శాఖ దేశంలోని అన్ని రాష్ట్రాల సైబర్ సెక్యూరిటీ బ్యూరోల పనితీరును తొమ్మిది కీలక పారామితుల ఆధారంగా విశ్లేషించి ఈ ర్యాంకును ఖరారు చేసింది. స్టేట్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ (ూ4జ) ఏర్పాటు, ఇ-జీరో ఎఫ్ఐఆర్ అమలు, గ్రీవెన్స్ రిడ్రెస్సల్ మాడ్యూల్ (+=వీ), బాధితులకు తిరిగి నగదు ఇప్పించేందుకు మనీ రిస్టోరేషన్ మాడ్యూల్ (వీ=వీ) వినియోగం, సహ్యోగ్-సమన్వయ పోర్టళ్ల వాడకం, సైబర్ క్రైమ్ హాట్‌స్పాట్‌ల పర్యవేక్షణ, సామర్థ్య పెంపుదల వంటి కార్యక్రమాల్లో కనబరిచిన అత్యుత్తమ పనితీరు ఆధారంగా తెలంగాణ ఈ ప్రథమ స్థానాన్ని కైవసం చేసుకుంది. దేశంలోనే తొలిసారిగా ూ4జ కేంద్రాన్ని ఏర్పాటు చేయడంతో పాటు, ఇండియన్ సైబర్ క్రైమ్ కోఆర్డినేషన్ సెంటర్ పరిధిలోని కేంద్ర వేదికలను అత్యంత సమర్థవంతంగా వినియోగించుకుంటున్నందుకు తెలంగాణ సైబర్ సెక్యూరిటీ బ్యూరో (౧+జూదీ) ప్రత్యేక ప్రశంసలు అందుకుంది. ప్రజలు ఎలాంటి సైబర్ మోసానికి గురైనా వెంటనే 1930 నంబర్‌కు డయల్ చేయాలని లేదా నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్‌లో ఫిర్యాదు చేయాలని టీజీసీఎస్‌బీ సూచించింది. ఫిర్యాదుల పరిష్కారం, నష్టపోయిన డబ్బును తిరిగి పొందడంలో బాధితులకు సహాయం చేసేందుకు ప్రత్యేకంగా 87126 65600 అనే హెల్ప్‌లైన్ నంబర్‌ను కూడా అందుబాటులోకి తెచ్చినట్లు వెల్లడించింది. పోలీసింగ్‌లో ఆధునిక సాంకేతికతను అందిపుచ్చుకోవడం, సైబర్ బాధితులకు వేగంగా అండగా నిలవడం వంటి నిరంతర చర్యలే తెలంగాణకు ఈ ఘనతను సాధించిపెట్టాయి.



## మోదీ విదేశీ పర్యటనలకు
# ఖర్చు రూ. 482.92 కోట్లు

**పెట్టుబడులు రూ.31.69 లక్షల కోట్లు**

**ప్రధాని మోదీ పర్యటనల ఖర్చు లెక్కలు వెల్లడి**

**న్యూఢిల్లీ, ఆగస్టు 6 :**

ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలకు సంబంధించిన వివరాలను తాజాగా విదేశాంగ శాఖ వెల్లడించింది. 2021 నుంచి 2025 డిసెంబర్ వరకు ప్రధాని నరేంద్ర మోదీ విదేశీ పర్యటనలపై మొత్తం రూ.482.92 కోట్లు ఖర్చు అయ్యాయి. అదే సమయంలో భారత్‌కు 381.8 బిలియన్ అమెరికన్ డాలర్ల విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు వచ్చాయి. అంటే భారతీయ కరెన్సీలో సుమారు రూ.31.69 లక్షల కోట్లు. ప్రధాని విదేశీ పర్యటనలపై ఖర్చు చేసిన ఒక్కో రూపాయికి సుమారు రూ.66 వేలు విలువైన ఎఫ్‌డీఐలు భారత్‌కు వచ్చినట్లు ఈ గణాంకాలు వెల్లడిస్తున్నాయి. ప్రధాని నరేంద్ర మోదీ 2021 నుంచి ఇప్పటివరకు ఏయే దేశాల్లో పర్యటించారు? ఒక్కో దేశ పర్యటనకు అయిన ఖర్చు ఎంత? తదితర వివరాల గురించి రాజ్యసభ సభ్యులు అడిగిన ప్రశ్నలకు విదేశాంగశాఖ సహాయ మంత్రి పబిత్రా మార్గెరిటా సమాధానం ఇచ్చారు. మంత్రి తెలిపిన వివరాల ప్రకారం, ప్రధాని 2021లో చేసిన మూడు విదేశీ పర్యటనలకు రూ.36.12 కోట్లు ఖర్చు కాగా, 2022లో ఏడు పర్యటనలకు రూ.55.83 కోట్లు ఖర్చయింది. ఇక, 2023లో ఆరు పర్యటనలకు రూ.93.63 కోట్లు, 2024లో 11 పర్యటనలకు రూ.109.51 కోట్లు, 2025లో 11 పర్యటనలకు రూ.187.83 కోట్లు ఖర్చుయ్యాయి. ఇక, 2026లో ఇప్పటివరకు ఆరు పర్యటనలపై రూ.74.59 కోట్ల వ్యయం అయినట్టు తెలిపారు.

## జయశంకర్ సార్‌కు
# సిఎం రేవంత్ నివాళి



**హైదరాబాద్, ఆగస్టు 6 :**

ప్రొఫెసర్ జయశంకర్ జయంతి సందర్భంగా జూబ్లీహిల్స్‌లోని తన నివాసంలో ఆయన చిత్రపటానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నివాళులర్పించారు. సిద్ధాంతకర్తగా తెలంగాణ ఉద్యమంలో ప్రొఫెసర్ జయశంకర్ పాత్ర అత్యంత కీలకమైందని అన్నారు. తెలంగాణ ప్రత్యేక రాష్ట్ర సాధన కోసం జీవితాంతం అహర్నిశలు శ్రమించిన మహనీయుడని ఆయన కొనియాడారు.ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాల సాధనకు ప్రజా ప్రభుత్వం కట్టుబడి ఉంటుందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి వ్యాఖ్యానించారు.

# జూరాలకు కొనసాగుతున్న వరద



**గద్వాల జిల్లా ప్రతినిధి,ఆగస్టు6:**

గద్వాల ఎగువ ప్రాంతంలోని కర్ణాటక జలాశయాల నుంచి వస్తున్న నీటి ఉధృతితో ప్రియదర్శిని జూరాల ప్రాజెక్టుకు వరద ప్రవాహం కొనసాగుతోంది. దీంతో గురువారం జూరాల అధికారులు 28 స్పిల్ వే గేట్లు ఎత్తివేసి 1,88,608 క్యూసెక్కుల నీటిని దిగువనకు విడుదల చేస్తున్నారు. గురువారం సాయంత్రానికి జూరాల పూర్తిస్థాయి నీటిమట్టం 318.516 అడుగులకు గాను ప్రస్తుత నీటిమట్టం 317.58అడుగులకు చేరింది పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 9.657 టీఎంసీలకు గాను ప్రస్తుత నీటి నిలువ 7.798 టీఎంసీలుగా నమోదయింది. జూరాలకు ఇన్ ఫ్లో 2,20,000 క్యూసెక్కులుగా ఉండగా దిగువకు శ్రీశైలం వైపు 2,20,558 క్యూసెక్కుల నీటిని విడుదల చేస్తున్నారు. జూరాల ప్రాజెక్టుపై ఆధారపడిన నెట్టెంపాడు, బీమా ఎత్తిపోతల పథకాలతో పాటు కుడి, ఎడమ కాలువకు సాగు నీటిని యధావిధిగా విడుదల చేస్తున్నారు.



# వివాహ రద్దు ఫత్వాలు చెల్లవు

**మతపరమైన కమిటీలకు అధికారం లేదు**

**మధ్యప్రదేశ్ హైకోర్టు సంచలన తీర్పు**

**భోపాల్ ఆగస్టు 6 :**

మసీదు కమిటీ ఫత్వాపై మధ్యప్రదేశ్ హైకోర్టు కీలక తీర్పు వెలువరించింది. వివాహాన్ని రద్దు చేసే అధికారం ఏ మతపరమైన సంస్థలు, కమిటీలు, లేదా సెమినరీలకు లేదని స్పష్టం చేసింది. కేవలం మసీదు కమిటీ జారీ చేసిన ఫత్వా ఆధారంగా వివాహ బంధం రద్దు అయినట్లు పరిగణించలేమని తేల్చిచెప్పింది. చట్టబద్ధమైన పక్రియను అనుసరించి

..మిగతా 2లో

# యూపీఐ పేమెంట్స్‌పై చార్జీలు




**కేంద్రం బిల్లులకు లోక్ సభలో ఆమోదం**

**రుసుం వసూలు చేసే అధికారం బ్యాంక్ లు, చెల్లింపు సంస్థలకు**

**సామాన్యులపై భారం లేకుండా చూసే అవకాశం**

**భారీ లావాదేవీలపైనే చార్జీలకు యోచన**

**న్యూఢిల్లీ, ఆగస్టు 6 :**

దేశంలో డిజిటల్ చెల్లింపుల ముఖచిత్రాన్ని మార్చే కీలక పరిణామం చోటుచేసుకుంది. యూపీఐ , రూపే కార్డు లావాదేవీలపై ఛార్జీలు విధించేందుకు బ్యాంకులు, చెల్లింపుల సంస్థలకు వెసులుబాటు కల్పిస్తూ కేంద్ర ప్రభుత్వం ప్రతిపాదించిన 'పన్నులు, ఇతర చట్టాల (సవరణ) బిల్లు-2026'ను లోక్‌సభ గురువారం ఆమోదించింది. విపక్షాల ఆందోళనల మధ్యే గురువారం మధ్యాహ్నం 2 గంటలకు సభ తిరిగి ప్రారంభమైన తర్వాత, ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రవేశపెట్టిన

..మిగతా 2లో



## సీజేపీ దేశవ్యాప్త ప్రచారం..
# 'క్యా బోల్తీ పబ్లిక్'

**క్షేత్రస్థాయిలోకి అభిజీత్ దిప్కే**

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:**

ప్రజలు ఎదుర్కొంటున్న రోజువారీ ఇబ్బందులు, వాస్తవ సమస్యలను క్షేత్రస్థాయిలో తెలుసుకునేందుకు కాక్రోచ్ జనతా పార్టీ వ్యవస్థాపకుడు అభిజీత్ దిప్కే గురువారం రోజున 'క్యా బోల్తీ పబ్లిక్' పేరుతో కొత్త దేశవ్యాప్త ప్రచార కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. తమ ప్రచారంలో 'విద్యా సంస్కరణలు' అనే అంశానికి మొదటి ప్రాధాన్యత ఇస్తున్నట్లు స్పష్టం చేశారు. ప్రస్తుతం దేశంలో విద్య అనేది సామాన్యుడికి అందుబాటులో లేకుండా, అత్యంత ఖరీదైనదిగా మారిపోయిందని ఆందోళన వ్యక్తం చేశారు.

"మొదటి తరగతి చదివించేందుకే ఏటా దాదాపు రూ. 1 లక్ష నుంచి రూ. 2 లక్షల వరకు ఫీజులు

..మిగతా 2లో

# గద్వాల మున్సిపల్ అధికారుల ముందడుగు





**ఒకవైపు ఎంక్రోచ్మెంట్ ఆక్రమణల తొలగింపు.. మరోవైపు అభివృద్ధి పనులకు శ్రీకారం!**

**ఆక్రమణలు తొలగించిన ప్రాంతాల్లో పార్కింగ్, డ్రైనేజీ రోడ్ల నిర్మాణానికి ప్రణాళికలు**

**మొదటగా భీంనగర్‌లో అభివృద్ధి పనుల రోడ్‌మ్యాప్ సిద్ధం**

**ఆక్రమణలకు పాల్పడితే ఎంతటివారైనా ఉపేక్షించేది లేదు: మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్**

**గద్వాల్ల , ఆగస్టు 6:**

జోగులాంబ గద్వాల జిల్లా కేంద్రంలో ట్రాఫిక్ చిక్కులను తొలగించి, పట్టణాన్ని సుందరంగా తీర్చిదిద్దేందుకు గద్వాల మున్సిపల్ అధికారులు వినూత్నంగా ముందడుగు వేశారు. కేవలం ఆక్రమణలను తొలగించడమే కాకుండా, ఖాళీ చేసిన ఆ స్థలాలలో తక్షణమే ప్రజలకు ఉపయోగపడే అభివృద్ధి నిర్మాణాలను చేపట్టేందుకు మున్సిపాలిటీ అధికారులు మాస్టర్ ప్లాన్ సిద్ధం చేశారు.

**ఒకే దెబ్బకు రెండు పిట్టలు --- ఆక్రమణల తొలగింపు & అభివృద్ధి:**

గద్వాల పట్టణ ప్రధాన రహదారిలోని ఇళ్లు, దుకాణాల ముందు రోడ్లను, డ్రైనేజీలను ఆక్రమించుకుని స్లాబ్‌లు వేసి మూసివేయడం వల్ల వర్షపు నీరు రోడ్లపై నిలిచిపోయి ప్రమాదాలకు కారణమవుతోంది. దీనికి తోడు ఫుట్‌పాత్‌లను ఆక్రమించడం వల్ల పాదచారులు, వాహనదారులు తీవ్ర ట్రాఫిక్ ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు. ఈ నేపథ్యంలో గద్వాల మున్సిపల్ అధికారులు

భీంనగర్, అంబేద్కర్ చౌరస్తా, కృష్ణవేణి చౌరస్తా, కొత్త బస్టాండ్, సుంకులమ్మ మెట్టు, గర్ల్స్ హైస్కూల్ పాతబస్టాండ్ వరకు రహదారికి ఇరువైపులా ఎంక్రోచ్మెంట్ తొలగింపు ప్రక్రియ లో భాగంగా ఫుట్‌పాత్‌లు, రహదారులకు ఇరువైపులా ఉన్న దుకాణాలు, తోపుడు బండ్లు, డబ్బాలను జేసీబీ లతో తొలగిస్తున్నారు.

భీంనగర్‌లో తొలి అడుగు: గద్వాల పట్టణంలో మాస్టర్ ప్లాన్‌లో భాగంగా మొదటగా భీంనగర్ ప్రాంతంలో ఆక్రమణలు తొలగించిన స్థలంలో వాహనాల పార్కింగ్ సదుపాయం, వర్షపు నీరు సులువుగా పారేలా అత్యాధునిక రోడ్ల నిర్మాణ పనులకు ప్రణాళికలు సిద్ధం చేస్తున్నారు.

విడతల వారీగా పట్టణమంతా ఈ ఎంక్రోచ్‌మెంట్ తొలగింపు మరియు పునర్నిర్మాణ ప్రక్రియలు కొనసాగుతాయని స్పష్టం చేశారు.

**కఠిన చర్యలు తప్పవు: మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్**

ఈ సందర్భంగా గద్వాల మున్సిపల్ కమిషనర్ జానకీరామ్ సాగర్ గారు మాట్లాడుతూ.. "మున్సిపాలిటీ పరిధిలో రహదారులు, ఫుట్‌పాత్‌లను ఇష్టానుసారంగా ఆక్రమిస్తే సహించేది లేదు. ఆక్రమణలు తొలగించిన ప్రదేశాల్లో మళ్లీ డబ్బాలు పెట్టినా, అక్రమ నిర్మాణాలు చేపట్టినా చట్టరీత్యా కఠిన చర్యలు తీసుకోవడంతో పాటు భారీగా జరిమానాలు విధిస్తాం" అని హెచ్చరించారు. సుందరమైన, ట్రాఫిక్ రహిత గద్వాల నిర్మాణానికి వ్యాపారులు, ప్రజలు పరిపాలనా యంత్రాంగానికి సహకరించాలని కోరారు.

# తెహల్కా ఎడిటర్‌కు పదేళ్ల జైలు

**లైంగిక దాడి కేసులో శిక్ష ఖరారు చేసిన కోర్టు**

**రెండువారాల్లోగా లొంగిపోవాలని ఆదేశం**

**రాజకీయంగా తనపై కక్షసాధింపు చేపట్టారన్న తేజ్‌పాల్**

**న్యూఢిల్లీ, ఆగస్టు 6:**



తెహల్కా మాజీ ఎడిటర్ తరుణ్ తేజ్‌పాల్‌కు పదేళ్ల జైలు శిక్ష పడింది. 2013లో నమోదైన లైంగిక దాడి కేసులో బాంబే హైకోర్టు గోవా బెంచ్ కీలక తీర్పు వెలువరించింది. పదేళ్ల జైలు శిక్షతో పాటు రూ.5 లక్షల జరిమానా కూడా విధించింది. అతడు రెండు వారాల్లో లొంగిపోవాలని ఆదేశించింది. 2013లో జూనియర్ సహోద్యోగినిపై అత్యాచారం చేసిన కేసులో తేజ్‌పాల్‌ను దోషిగా తేల్చిన బాంబే హైకోర్టు తాజాగా శిక్షను ఖరారు చేసింది. గతంలో ట్రయల్ కోర్టు ఈయనను నిర్దోషిగా ప్రకటించింది. ఆ తీర్పును బాంబే హైకోర్టు రద్దు చేసింది. 2013లో గోవాలో జరిగిన ఒక కార్యక్రమంలో హోటల్ లిఫ్ట్‌లో తనపై తేజ్‌పాల్ లైంగిక దాడికి పాల్పడ్డారని బాధితురాలు ఆరోపించారు. దీంతో అదే ఏడాది నవంబర్‌లో అతడిని అరెస్ట్ చేశారు. విచారణ అనంతరం 2021లో గోవా ట్రయల్ కోర్టు తేజ్‌పాల్‌ను నిర్దోషిగా ప్రకటించింది. అయితే ఆ తీర్పును గోవా ప్రభుత్వం బాంబే హైకోర్టులో సవాలు చేసింది. అప్పీల్‌ను విచారించిన హైకోర్టు ట్రయల్ కోర్టు తీర్పును కొట్టివేస్తూ తేజ్‌పాల్‌ను దోషిగా నిర్ధారించింది. పదేళ్ల జైలు శిక్ష విధిస్తూ తీర్పు వెలువరించింది. కాగా, ఈ కేసులో తానే బాధితుడినని తేజ్‌పాల్ పేర్కొన్నారు. తాను ఎలాంటి తప్పు చేయలేదని, తాను నిర్దోషినని పేర్కొంటూ ఈ తీర్పును సుప్రీంకోర్టులో సవాలు చేస్తానని వెల్లడించారు. తీర్పు వెలువడిన అనంతరం మీడియాతో మాట్లాడిన తేజ్‌పాల్, 'నేను ఎలాంటి నేరమూ చేయలేదు. ఈ తీర్పుతో నేను ఏకీభవించడం లేదు. న్యాయం కోసం సుప్రీంకోర్టును ఆశ్రయిస్తాను' అని చెప్పారు. ఉమర్ ఖలీద్, షర్జీల్ ఇమామ్, సురేంద్ర గాడ్లింగ్ లాగానే తానూ రాజకీయ కక్షసాధింపునకు గురయ్యానని తేజ్‌పాల్ పేర్కొన్నారు. తెహెల్కా చేసిన దర్యాప్తు కథనాల వల్ల కొందరి రాజకీయ ప్రయోజనాలకు నష్టం కలిగిందని, అందుకే తనపై కేసు పెట్టారని ఆయన ఆరోపించారు. కోర్టు తీర్పు అనంతరం తరుణ్ తేజ్‌పాల్ మీడియాతో మాట్లాడారు. తనపై కొందరు గత 13 ఏళ్లుగా ప్రతీకారంతో రగిలిపోతున్నారని అన్నారు. ఈ కేసులో తనను పదిసార్లు నిర్దోషిగా ప్రకటించి విడుదల చేసే ఆధారాలు తన వద్ద ఉన్నాయని చెప్పారు. న్యాయవ్యవస్థపై తనకు పూర్తి విశ్వాసం ఉందని, దీనిపై త్వరలో సుప్రీంకోర్టును ఆశ్రయిస్తామని తెలిపారు. ఈ సందర్భంగా ఉమర్ ఖాలిద్, షర్జీల్ ఇమామ్, భీమా కోరేగావ్ కేసులో అరెస్టైన సురేంద్ర గాడ్లింగ్ పేర్లను తేజ్‌పాల్ ప్రస్తావించారు. వారిలాగే తానూ రాజకీయ కక్షసాధింపునకు గురైనట్లు ఆవేదన వ్యక్తం చేశారు. కాగా, విచారణ సందర్భంగా గోవా ప్రభుత్వం తరపున హాజరైన సొలిసిటర్ జనరల్ తుషార్ మెహతా కీలక వాదనలు వినిపించారు. బాధితురాలు పలుమార్లు నిరాకరించినప్పటికీ తేజ్‌పాల్ వినలేదని, 'నో అంటే నో' అనే ప్రాథమిక సూత్రాన్నే ఆయన పట్టించుకోలేదని కోర్టుకు వివరించారు. నేర తీవ్రత దృష్ట్యా ఆయనకు గరిష్ఠ శిక్ష విధించాలని కోరారు. అయితే, తనకిప్పుడు 62 సంవత్సరాలని, తానూ బాధితుడినేనని నమ్ముతున్నానని కోర్టుకు తేజ్‌పాల్ విన్నవించారు. తనకు భార్య ఉందని, శిక్ష విషయంలో దయచేసి కనికరం చూపాలని కోరారు. విచారణ అనంతరం న్యాయస్థానం తన తీర్పులో కీలక వ్యాఖ్యలు చేసింది. తెహెల్కా ఎడిటర్-ఇన్-చీఫ్‌గా తేజ్‌పాల్ ఉన్న సమయంలో బాధితురాలు ఆయన కింద పని చేసిందని, వారి మధ్య అధికార అసమానత స్పష్టంగా ఉందని పేర్కొంది. ఆ వృత్తిపరమైన ఆధిపత్యాన్ని ఆయన దుర్వినియోగం చేశారని అభిప్రాయపడింది. ఈ సందర్భంగా బాధితురాలిపై జరిగిన అత్యాచారం నిజమేనని నిర్ధారించి తీర్పు వెలువరించింది. కాగా, గోవాలో 2013 నవంబర్ 7, 8 తేదీల్లో థింక్‌ఫెస్ట్ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా హోటల్ లిఫ్ట్‌లో తేజ్‌పాల్ తనపై రెండు సార్లు అత్యాచారం చేశాడని పోలీసులకు బాధితురాలు ఫిర్యాదు చేసింది. ఈ ఘటన అప్పట్లో దేశవ్యాప్తంగా సంచలనం సృష్టించింది. దాదాపు 13 ఏళ్ల తర్వాత కోర్టు అతనిని దోషిగా తేల్చింది.

# యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ ఆధ్వర్యంలో సల్కాపురంలో గ్రామంలో ఆర్వో ప్లాంట్‌కు శంకుస్థాపన, సోలార్ లైట్లు ప్రారంభం





**గద్వాల్ల , ఆగస్టు 6 :**

గట్టు మండలం సల్కాపురం గ్రామంలో 'యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్' స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో సమగ్ర గ్రామాభివృద్ధి కార్యక్రమంలో భాగంగా గురువారం పలు అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలను ట్రైనీ జాయింట్ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి ప్రారంభించారు. ఇందులో భాగంగా గ్రామ ప్రజలకు సురక్షితమైన తాగునీటిని అందించేందుకు నూతనంగా నిర్మించనున్న ఆర్వో ప్లాంట్ భవన నిర్మాణానికి భూమిపూజ నిర్వహించారు. అలాగే పర్యావరణ పరిరక్షణతో పాటు రాత్రి వేళల్లో ప్రజల భద్రత కోసం ఏర్పాటు చేసిన సోలార్ వీధి దీపాలను ప్రారంభించారు. జిల్లా వైద్య ఆరోగ్య శాఖ అధికారిణి డా. సంధ్య ఆధ్వర్యంలో గ్రామంలో ఉచిత వైద్య శిబిరం నిర్వహించారు. ప్రజలకు ఆరోగ్య పరీక్షలు నిర్వహించి, ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ట్రైనీ జాయింట్ కలెక్టర్ మనోజ్ కుమార్ రెడ్డి మాట్లాడుతూ.. ప్రభుత్వ శాఖలు, స్వచ్ఛంద సంస్థలు, ప్రజలు కలిసి పనిచేసినప్పుడే గ్రామాల సమగ్ర ప్రగతి సాధ్యమవుతుందని పేర్కొన్నారు. తాగునీరు, ప్రజారోగ్యం వంటి కీలక అంశాలపై దృష్టి సారించిన యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ సంస్థ సేవలను అభినందించారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ తిమ్మప్ప, గట్టు ఎంపీడీఓ చెన్నయ్య, మండల వైద్య ఆరోగ్య శాఖ ప్రతినిధి రమేష్, యునైటెడ్ వే ఆఫ్ హైదరాబాద్ మేనేజర్ కె. రాములు, ప్రతినిధులు సతీష్, ప్రతాప్, సునీల, నరసింహ, ప్రేమ్, గ్రామ ప్రజాప్రతినిధులు, సీఆర్పీలు, ఆశా-అంగన్‌వాడీ కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.



# వివాహ రద్దు ఫత్వాలు చెల్లవు

మొదటి పేజీ తరువాయి...

రాజ్యాంగబద్ధమైన ఫ్యామిలీ కోర్టుల ద్వారానే విడాకులు పొందాల్సి ఉంటుందని న్యాయస్థానం పేర్కొంది. ఈ సందర్భంగా జస్టిస్ వివేక్ జైన్ ధర్మాసనం తీర్పు వెలువరించింది. విచారణ సందర్భంగా భోపాల్ 'దారుల్-దఫా మసాజిద్ కమిటీ' జారీ చేసిన ఫత్వా ఆధారంగా తన వివాహ బంధం రద్దు అయినట్లు ప్రకటించాలని కోరిన ఓ భర్త అభ్యర్థనను ధర్మాసనం తిరస్కరించింది. ఫత్వాకు స్వతంత్రంగా చట్టపరమైన గుర్తింపు లేదని, అది కోర్టు తీర్పునకు ప్రత్యామ్నాయం కాదని స్పష్టం చేసింది. వివాహ రద్దు వంటి అంశాల్లో తుది నిర్ణయం తీసుకునే అధికారం

కేవలం కోర్టులకే ఉంటుందని వెల్లడించింది. అయితే, విడాకులు కోరే వ్యక్తికి చట్టప్రకారం సంబంధిత ఫ్యామిలీ కోర్టును ఆశ్రయించి విడాకులు పొందే హక్కు ఉ ంటుందని హైకోర్టు స్పష్టం చేసింది. వివాహ రద్దు పిటిషన్ దాఖలు చేస్తే, దానిని సంబంధిత కోర్టు నిబంధనల ప్రకారం విచారిస్తుందని పేర్కొంది. కాగా, ఈ తీర్పు మతపరమైన ఫత్వాల చట్టబద్ధత, వివాహ రద్దు పక్రియపై కీలకమైన స్పష్టతను ఇచ్చిందని న్యాయవర్గాలు అభిప్రాయపడుతున్నాయి.

# యూపీఐ పేమెంట్స్‌పై చార్జీలు..?

మొదటి పేజీ తరువాయి...

ఈ బిల్లుకు సభ మూజువాణి వోటుతో ఆమోదముద్ర వేసింది. భారతదేశాన్ని గ్లోబల్ క్యాపిటల్, తయారీ కేంద్రంగా మార్చే సువిశాల లక్ష్యంతో ప్రవేశపెట్టిన ఈ బిల్లు.. గత జూన్ 5న కేంద్రం తీసుకొచ్చిన ఆర్డినెన్స్‌ను భర్తీ చేసింది. ప్రస్తుతం ఆర్టీజీఎస్ (, నెఫ్ట్ వంటి లావాదేవీలకు మాత్రమే బ్యాంకులు సర్వీస్ ఛార్జీలు వసూలు చేస్తున్నాయి. యూపీఐ, రూపే లావాదేవీలు ఉచితంగా సాగుతున్నాయి. అయితే, ఈ బిల్లు ద్వారా 2007 నాటి పేమెంట్ అండ్ సెటిల్‌మెంట్ సిస్టమ్స్ చట్టం (సెక్షన్ 10ూూ), ఆదాయపు పన్ను చట్టం-2025 (సెక్షన్ 269ూఖ) నిబంధనలను సవరించారు.

దీంతో ఏయే ఎలక్ట్రానిక్ చెల్లింపులు ఉచితంగా ఉండాలనేది ఇకపై కేంద్ర ప్రభుత్వం అధికారికంగా నోటిఫికేషన్ ద్వారా ప్రకటిస్తుంది. తాజా మార్పులతో భవిష్యత్తులో యూపీఐ లావాదేవీలపై మర్చంట్ డిస్కౌంట్ రేట్ (వీణ=) వసూలు చేసేందుకు బ్యాంకులు, సర్వీస్ ప్రొవైడర్లకు చట్టబద్ధత లభించింది. వ్యక్తిగత చెల్లింపులకు (ూవవతీ-శీ-ూవవతీ) మినహాయింపు ఇచ్చి, కేవలం వ్యాపారులకు చేసే భారీ లావాదేవీలపై మాత్రమే ఈ ఛార్జీలు విధించే అవకాశం ఉందని మార్కెట్ వర్గాలు అంచనా వేస్తున్నాయి.

యూపీఐ లావాదేవీలపై ఎండీఆర్ విధింపుపై వస్తున్న వార్తలపై రిజర్వ్ బ్యాంక్ గవర్నర్ సంజయ్ మల్హోత్రా బుధవారం స్పందించారు. దీనిపై ఇప్పుడే మాట్లాడటం తొందరపాటే అవుతుందని ఆయన అభిప్రాయపడ్డారు. "చెల్లింపుల మౌలిక సదుపాయాల కల్పనకు భారీగా ఖర్చవుతుంది, ఆ ఖర్చును ఎవరో ఒకరు భరించాల్సిందే. పన్నుల రూపంలో సామాన్య ప్రజలే భరించడం లేదా వాడుకునే వారి నుంచే వసూలు చేయడం అనే రెండు మార్గాలు మన ముందు ఉన్నాయి. ప్రస్తుతానికి ప్రభుత్వం చట్ట సవరణ మాత్రమే చేసింది. డిజిటల్ వ్యవస్థను మరింత పటిష్టం చేయడమే మా లక్ష్యం, తదుపరి పరిణామాలు ఎలా ఉంటాయో వేచి చూద్దాం" అని ఆర్బీఐ గవర్నర్ స్పష్టం చేశారు.

## సీజేపీ దేశవ్యాప్త ప్రచారం..

# 'క్యా బోల్తీ పబ్లిక్'

మొదటి పేజీ తరువాయి...

వసూలు చేస్తున్నారు. ఇది కాకుండా డొనేషన్ల పేరిట అదనపు బాదుడు కొనసాగుతోంది. అంత ఆదాయం లేని పేద, దిగువ మధ్యతరగతి కుటుంబాలు ఈ డబ్బును ఎక్కడి నుంచి తెస్తాయి?" అని ఆయన ప్రశ్నించారు. కాలేజీ ఫీజులు, కోచింగ్ సెంటర్ల రుసుములు ఆకాశాన్ని తాకుతుండటంతో పిల్లలను చదివించేందుకు తల్లిదండ్రులు భారీగా అప్పులపాలు అవుతున్నారన్నారు. ఈ ఆర్థిక భారం నుంచి కుటుంబాలను విముక్తి చేయడమే తమ పార్టీ ప్రధాన ఉద్దేశమని తెలిపారు. డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ రాజ్యాంగంలో విద్యను ఒక ప్రాథమిక హక్కుగా అందించారని, కానీ గత కొన్నేళ్లుగా విద్యను కేవలం లాభాలు గడించే ఒక పెద్ద వ్యాపారంగా మార్చేశారని విమర్శించారు. పిల్లలకు ఉన్నత విద్యను అందించడం తల్లిదండ్రులకు భారం కాకూడదని, విద్య ప్రతి ఒక్కరికీ అందుబాటులో ఉండేలా సమగ్ర మార్పులు తేవడమే తమ 'క్యా బోల్తీ పబ్లిక్' ప్రచారం ద్వారా లక్ష్యంగా పెట్టుకున్నామని దిప్కే పేర్కొన్నారు.

# బయోగ్యాస్ ఉత్పత్తికి ప్రోత్సాహం

**రూ.23,731 కోట్ల 'గోబర్ధన్ పథకం**

**కేంద్ర కేబినేట్ కీలక నిర్ణయం**

**న్యూఢిల్లీ, ఆగస్టు 6 :**

ప్రధానమంత్రి నరేంద్రమోదీ అధ్యక్షతన గురువారం కేంద్ర మంత్రి మండలి సమావేశం జరిగింది. ఈ కేబినెట్ సమావేశంలో పలు కీలక అంశాలపై మంత్రులకు ప్రధాని దిశానిర్దేశం చేశారు. ఈ మేరకు కేంద్ర కేబినెట్‌లో ప్రధాని మోదీ కీలక నిర్ణయాలు తీసుకున్నారు. బయోగ్యాస్ ఉత్పత్తిని ప్రోత్సహించాలని నిర్ణయించారు. రూ.23,731 కోట్ల 'గోబర్ధన్' జాతీయ సర్క్యులర్ బయోఎనర్జీ పథకానికి కేంద్ర కేబినెట్ ఆమోదం తెలిపింది. 2026-27 నుంచి 2035-36 వరకు కేంద్రం అమలు చేయనుంది. వ్యవసాయ అవశేషాలు, పశువుల పేడ, సేంద్రీయ వ్యర్థాలతో కంప్రెస్డ్ బయోగ్యాస్ (అఃఉ) ఉత్పత్తి చేయనుంది. దేశీయ అఃఉ ఉత్పత్తిని దాదాపు పది రెట్లు పెంచడమే లక్ష్యమని కేంద్ర మంత్రులు తెలిపారు. దిగుమతి సహజవాయువుపై ఆధారాన్ని తగ్గించి ఇంధన భద్రతకు బలం చేకూర్చనుందని వెల్లడించారు. రైతులు, గ్రామీణ పారిశ్రామికవేత్తలు, సహకార సంఘాలకు కొత్త ఆదాయ అవకాశాలు వస్తాయని మంత్రులు పేర్కొన్నారు. అస్సాంలో నాలుగు లేన్ల నేషనల్ హైవేకు గ్రీన్‌సిగ్నల్ ఇచ్చారు. రూ.8,970 కోట్లతో అస్సాంలో నేషనల్ హైవే నిర్మించాలని మంత్రులు ఆమోదించారు.



# ఆగస్టు ఏడు మండల్ డే

## - బి.సి ప్రజల స్వాభిమాన దినోత్సవం ఆగస్టు ఏడు
## - మండల్ స్ఫూర్తితో బి.సి వాటా సాదిద్దాం

**భద్రాద్రి న్యూస్ ,కాలమిస్ట్:**

ఆగస్టు 7 భారతదేశ చరిత్రలో ఒక చారిత్రాత్మకమైన రోజు. భారత జనాభాలో మెజార్టీ ప్రజలైన ఉత్పత్తి కులాలకు స్వాభిమానం దక్కిన రోజు. సామాజిక న్యాయాన్ని విశ్వసించే ప్రతి ఒక్కరూ ఆగస్టు 7 న మండల్ డే ను జరుపుకోవాలి. 1990లో ఇదే రోజున, అప్పటి ప్రధాన మంత్రి విశ్వనాథ్ ప్రతాప్ సింగ్ పార్లమెంటులో మండల్ కమిషన్ నివేదిక సిఫార్సులను ఆమోదించారు. వ్యక్తిగత జీవితంలో అత్యున్నత నిజాయితీ కలిగిన జాతీయ నాయకుడైన వి.పి. సింగ్, అగ్రవర్ణ ఆధిపత్యాన్ని కాపాడాలనుకునే వారికి మాత్రం అతిపెద్ద విలన్‌గా మారారు. భిన్నమైన రాజకీయ భావజాలాలు, సామాజిక-సాంస్కృతిక నేపథ్యాలు ఉన్నప్పటికీ, వారందరూ ఆయనను అత్యంత నీచమైన పదజాలంతో దూషించడం మనం అప్పట్లో చూశాము. సంఘ్ పరివార్ సభ్యులు, కాంగ్రెస్ వారితో పాటు ప్రగతిశీలవాదులుగా చెప్పుకునే వారు కూడా దీనిని వ్యతిరేకించడంలో ఏకమయ్యారు. ఇది కుల వ్యవస్థను మరింత బలపరుస్తుందని భావించిన ఉదారవాదులు, ప్రభుత్వం ఈ నిర్ణయాన్ని అమలు చేయకుండా అడ్డుకోవడానికి ప్రయత్నించిన వారికి మద్దతుగా నిలిచారు.

జనతాదళ్ పార్టీ లోనే, చంద్రశేఖర్ నాయకత్వంలోని సమాజ్‌వాదులు ఈ విషయంతో అసౌకర్యంగా భావించి, చివరకు అయోధ్య అంశంపై పార్టీతో తెగదెంపులు చేసుకున్నారు. ఈ అంశాన్ని సంఘ్ పరివార్ దాని రాజకీయ ప్రతినిధి లాల్ కృష్ణ అద్వానీ చాకచక్యంగా తెరపైకి తెచ్చారు. తమ కేడర్ మొత్తం ఒబిసి రిజర్వేషన్లకు వ్యతిరేకంగా నిరసనలో కూర్చున్నప్పటికీ, బహిరంగంగా వారిని వ్యతిరేకించడం సంఘ్‌కు సాధ్యం కాదని వారు గ్రహించారు. సామాజిక న్యాయానికి, లౌకికవాదానికి అంకితమైన ప్రభుత్వాన్ని కాపాడాల్సిన కాంగ్రెస్, నిజానికి అధికారాన్ని చేజిక్కించుకుని, 1978లో ఆశావహుడు చరణ్ సింగ్‌ను ప్రధానమంత్రిని చేసిన విధంగానే వేగంగా స్పందించింది. ఈసారి, ఒక ప్రభుత్వాన్ని కూలదోయడానికి చంద్రశేఖర్ ఆశయాన్ని వాడుకున్నారు. అనేకమంది రాజకీయ నాయకులు తమ స్వప్రయోజనాల కోసం ఈ బాటలోనే నడిచారు.

మీడియాను దేశ 'స్వరం'గా భావించేవారు, 1990 మండల్, అయోధ్య సంఘటనల సమయంలో వారి నీచమైన పాత్రను తప్పక తెలుసుకోవాలి. మనం చర్యలు తీసుకోకుండా, ఈ పాత్రికేయులను, వారి సంపాదకులను దేవుళ్లుగా భావించడం వల్లే ఈ పరిణామాలు చోటుచేసుకున్నాయి. ఆ సమయంలో హిందీ మీడియా ఒక బ్రాహ్మణ బనియా హిందూ మీడియాగా మారిపోయింది. ప్రత్యర్థులపై అర్నబ్ ముఠాలోని ఇతరులు ఉపయోగించిన భాషనే, దైనిక్ జాగరణ్ వంటి వారు కూడా ఉపయోగించారు. వీరు ప్రభుత్వ విశ్వసనీయతను దెబ్బతీయడానికి, న్యాయమైన నిరసన పేరుతో అరాచకాన్ని సృష్టించడానికి ప్రతీ నీతి, నియమాన్ని ఉల్లంఘించారు.

మోదీ వ్యతిరేక జర్నలిస్టులలో చాలామందికి నేడు హీరోగా నిలుస్తూ, లౌకికవాద విశ్వసనీయత, సామాజిక న్యాయం పట్ల నిష్పక్షపాత వైఖరిపై ఎప్పుడూ ప్రశ్నలు ఎదుర్కొంటున్న ఒకే ఒక్క వ్యక్తి అరుణ్ శౌరి. ఇతను మండల్ కమిషన్‌కు వ్యతిరేకంగా ఒక దురుద్దేశపూరిత, నీచమైన ప్రచారాన్ని ప్రారంభించి, వి.పి. సింగ్‌పై అవకతవకలు జరిగాయని ఆరోపించాడు. నిరసన చేస్తున్న అగ్రవర్ణ విద్యార్థుల పట్ల శౌరికి జాలి కలిగింది. ఈ తీర్పును ఆపడానికి సాధ్యమైనదంతా చేయమని వారిని కోరేంత వరకు వెళ్ళాడు. మరో మాటలో చెప్పాలంటే, శౌరీయే వీధుల్లో హింసను రెచ్చగొట్టారు. గుజరాత్ 2002కు వ్యతిరేకంగా ఒక్క మాట కూడా మాట్లాడకుండా, వాజ్‌పేయి ప్రభుత్వంలో మంత్రిగా కొనసాగుతూ, ప్రభుత్వం తన ఆధీనంలో ఉన్న ప్రతీదాన్ని అమ్మేయాలని ఆసక్తి చూపిన కార్పొరేట్ సంస్థలకు అత్యంత ప్రియమైన వ్యక్తిగా ఉన్న శౌరీనే మండల్ కమీషన్ కు వ్యతిరేకంగా పని చేశారు. ఏదేమైనా, ఒక ప్రభుత్వాన్ని గద్దె దించడానికి, ఒక నిర్ణయాన్ని అమలు చేయకుండా ఆపడానికి మీడియా పోషిస్తున్న అనైతిక పాత్రపై ఒక స్వతంత్ర కమిషన్ ఉంటే, శౌరీ, సవర్ణ (ఆధిపత్య దోపిడి కులాల) మీడియాలోని ఇతరులు నడిపిన మండల్ వ్యతిరేక నాటకాన్ని తప్పక బట్టబయలు చేయాలి.

మండల్ శక్తులలో సామూహిక స్ఫూర్తిని పెంపొందించడంలో విఫలమవడంతో, వి.పి.కి రాజకీయంగా ఏమీ దక్కలేదు. పార్టీలలో కులాల ఆధిపత్యం ఉండేది. వారు కేవలం చిన్న కులాలను తమ ప్రచారానికి ఒక సాధనంగా వాడుకోవడంలోనే ఆసక్తి చూపేవారు, కానీ వాస్తవానికి వారిలో చాలామంది తమ సొంత కులాలపైనే ఆధారపడి ఉండేవారు. సామాజిక న్యాయం అనే నినాదాన్ని కులతత్వ మనస్తత్వాలు ఒక అపహాస్యంగా మార్చాయి. రాజకీయ నాయకుల వ్యక్తిగత ఆశయాలు పెరిగిపోయాయి. వారు సమాజం కోసం పనిచేయడానికి బదులుగా, సంఘ్ పరివార్, ఇతర సవర్ణ ఆధిపత్యవాదులతో చెలగాటం ఆడటం ప్రారంభించారు. రిజర్వేషన్ల సమస్యను తేలికగా మరచిపోవడంతో, ఆశయాలున్న ప్రతి నాయకుడు వాస్తవానికి తాము చెందిన సమాజానికి ద్రోహం చేశారు. కోర్టు పరిధిలో ఉన్నదనే నెపంతో, ఓబీసీలకు రిజర్వేషన్లను నిష్పక్షపాతంగా అమలు చేయలేకపోయారు. అది జరగకముందే, వక్రబుద్ధి గల సవర్ణ (ఆధిపత్య దోపిడి కులాలు) లాబీ దానికి వ్యతిరేకంగా పనిచేసింది. ఆ తర్వాత జరిగిందంతా చరిత్రే. సామాజిక న్యాయం చేస్తామని ప్రమాణం చేసే పార్టీలకు ఓబీసీలు సైనికులుగా అవసరమయ్యారు, కానీ వారి అంతర్గత వ్యవహారాలలో బ్రాహ్మణులు మార్గదర్శకులుగా కావాల్సి వచ్చింది. దీని ఫలితంగా 2009 ఎన్నికల నుండి మండల్ శక్తులు పూర్తిగా కుప్పకూలిపోయాయి. మొదట కాంగ్రెస్ బ్రాహ్మణ లాబీ వారిని అణచివేసింది, ఆ తర్వాత 2014లో సంఘ్, ఒకరిపై ఒకరిని ఉసిగొల్పే తమ గుర్తింపు ఆటలను ఉపయోగించి వారిని తమవైపు తిప్పుకుంది.

మండల్ డే కు 36 వ సంవత్సరం. ఈ రోజును నిజమైన స్ఫూర్తితో జరుపుకోవాలని మనం భావిస్తున్నందున, అనేక కార్యక్రమాలు జరగడం మంచిదే. చరిత్ర నుండి, మన తప్పుల నుండి పాఠాలు నేర్చుకోవడం కూడా అంతే ముఖ్యం. 'మండల్' అంశాన్ని స్మరించుకునేవారు, తమ సొంత పార్టీల రాజకీయ నాయకులు చేసిన ఆ తీవ్రమైన తప్పు గురించి ఎప్పుడైనా వారిని ప్రశ్నిస్తారా? అలాంటి పనులు ఇకపై పునరావృతం చేయవద్దని తమ నాయకులకు చెబుతారా? ఒకవేళ అధికారంలోకి వస్తే, బ్రాహ్మణీయ వర్గాల ప్రభావంతో కాకుండా వ్యవస్థను ప్రజాస్వామ్యీకరించడంపై దృష్టి సారిస్తామని తమ నాయకుల నుండి హామీ తీసుకుంటారా?

మండల్ ఒక శక్తివంతమైన శక్తి, కానీ ఒక రాజకీయ నాయకుడికి, కేవలం ఒక నివేదికతో సామాజిక న్యాయం అనే మొత్తం విషయం అర్థం కాదు. మండల్ నివేదికలో ప్రస్తావించిన భూ సంస్కరణల గురించి ఓబీసీ నాయకులు ఎప్పుడు మాట్లాడారు? దళితుల మాదిరిగానే అధిక సంఖ్యలో ఓబీసీలు భూమిలేని వారిగా అట్టడుగున మిగిలిపోయారు, అయినప్పటికీ బహుజన నాయకత్వం అజెండాలో భూ సంస్కరణలు ఎన్నడూ రాలేదు. రెండవది, మీరు మండల్ ఫలాలను ఆస్వాదించి, దానిని అర్థం చేసుకోవాలంటే, ఓబీసీలు మరియు ఇతర బహుజనులు బాబా సాహెబ్ అంబేద్కర్, జ్యోతి బా పూలే మరియు పెరియార్ ఇ వి రామసామి రచనలను క్షుణ్ణంగా చదివి అర్థం చేసుకోవడం చాలా ముఖ్యం. ఎంతమంది రాజకీయ నాయకులు దీనిని అర్థం చేసుకున్నారు? సమాజ్‌వాదీలు జనేశ్వర్ మిశ్రాను కీర్తించినట్లుగా పూలే, పెరియార్‌లను కూడా కీర్తించి ఉంటే బాగుండేది. వారు వీపీ సింగ్‌ను ఎప్పటికీ గుర్తుంచుకుంటారని నేను ఆశించలేను, కనీసం ఆయన మరణానంతరం అయినా ఆయనపై ఉన్న వ్యతిరేకతలో కొంతైనా వదిలించుకుని ఉండవచ్చు.

సామాజిక న్యాయం యొక్క ఉన్నత ప్రయోజనాల దృష్ట్యా అంబేద్కర్ అనుకూల బహుజన శక్తులన్నీ ఏకం కావాలి మరియు మన జాతీయ సంపద యొక్క సమాన పంపిణీ గురించి మాట్లాడాలి. ఈ జాతీయ సంపదను అభివృద్ధి పేరుతో ఆశ్రిత కార్పొరేట్ సంస్థలకు అప్పగించలేము. నితిన్ గడ్కరీ చెప్పినట్లుగా, పురోహిత కార్పొరేట్ వర్గాలు రిజర్వేషన్లు నిరుపయోగంగా మారేలా చూసుకున్నాయి. వారు పదవి నుండి వైదొలగేలోపు, ప్రభుత్వమే నిరుపయోగంగా మారేలా చూస్తారు మరియు ఇక్కడ కేవలం పురోహిత కార్పొరేట్ శక్తులు మాత్రమే అధికార వర్గంగా మిగిలిపోతాయి. నరేంద్ర మోడీ వాగ్దానం చేసిన భ్రమ కలిగించే 'అచ్చే దిన్' లాగానే, ఎప్పటికైనా భోలే శంకర్ తమను చూసుకుంటాడనే ఆశతో పేదలు కేవలం కణ్వ యాత్రలో గంగాజలాన్ని మోస్తూ ఉంటారు. ఇది భారతదేశ బహుజనులపై విసిరిన సాంస్కృతిక యుద్ధం. మండల్ దినోత్సవం అనేది స్మరించుకోవడానికి, సామాజిక న్యాయ శక్తులన్నింటినీ ఏకం చేయడానికి ఒక సందర్భం కాగలదు. కేవలం 'మనువాదం' కు వ్యతిరేకంగా నినాదాలు చేయడం వల్ల ప్రయోజనం ఉండదు. అంతకంటే ముఖ్యమైనది మనువాదానికి ప్రత్యామ్నాయం, ప్రబుద్ధ భారతదేశం కోసం బాబా సాహెబ్ మనందరికీ అందించిన బుద్ధుని మార్గం. ఉద్యోగం వచ్చిన తర్వాత కూడా కణ్వాడ్ మోసేవారు నిజంగా సామాజిక న్యాయం గురించి పట్టించుకుంటారా? మనం ఈ రోజు ఈ సౌకర్యాలను అనుభవిస్తున్నామంటే, దానికోసం కఠోర శ్రమ చేసిన అంబేద్కర్ తో పాటు విప్లవకారులందరి కృషి ఫలితంగా ఇది రాజ్యాంగంలో పొందుపరచబడిన వారి హక్కు అనే విషయం కూడా వారికి తెలియకపోవచ్చు.

### బిజెపి కాంగ్రెస్ లు ఒబిసి లకు శత్రువులే

1990 లో బ్రిందేశ్వర్ ప్రసాద్ మండల్ (బి.పి మండల్) నివేదికను వ్యతిరేకించిన ఆధిపత్య దోపిడి కులాల వారు నేటికి అన్ని సందర్భాల్లో ఇతర వెనుకబడిన వర్గాల (ఒబిసి) హక్కులను కాలరాస్తూనే ఉన్నారు. ఆనాడు మండల్ ను వ్యతిరేకించి వి.పి సింగ్ ప్రభుత్వాన్ని కూలదోసిన బిజెపి మండల్ కు వ్యతిరేకంగా కమాండల్ (రాముని రథ యాత్ర) మొదలు పెట్టి మెజార్టీ ఒబిసి ప్రజలను హిందూత్వం వైపు మరల్చింది. ఆ తర్వాతి కాలంలో కాంగ్రెస్ అధికారంలో ఉండి బిజెపి ప్రతిపక్షంలో ఉన్నప్పుడు ఒబిసి లకు మేము వ్యతిరేకం కాదని, బిజెపి అధికారంలోకి వస్తె ఒబిసి ల జనగణన చేస్తామని పార్లమెంటులో ప్రకటించి అధికారంలోకి వచ్చాక ఒబిసి జనగణన కుదరదు అని సుప్రీం కోర్టులోనే అఫిడవిట్ వేసింది. అంతేకాకుండా ఆధిపత్య దోపిడి కులాలకు ఆర్థికంగా వెనుకబడిన వర్గాలకు (ఇడబ్ల్యూఎస్) పేరుతో 10 శాతం రిజర్వేషన్లు కల్పించి ఒబిసి లకు తీరని అన్యాయం చేయడంలో బిజెపి ముందు వరుసలో ఉంది. ఆనాడు అధికారంలో ఉన్న కాంగ్రెస్ ప్రస్తుతం ప్రతిపక్షంలో ఉండి మేము ఒబిసి లకు న్యాయం చేస్తామని, కుల జనగణన జరిపి జనాభా దామాషా ప్రకారం ఒబిసి లకు సకల సామాజిక రంగాల్లో అవకాశాలు కల్పిస్తామని, మా పూర్వ కాంగ్రెస్ నాయకులు ఒబిసి లకు అన్యాయం చేశారని, మేము ఆ అన్యాయాన్ని బూడ్చుతామని స్వయాన రాహుల్ గాంధీ ప్రకటించారు. ఎన్నికల వేళ తెలంగాణలో పెద్ద బహిరంగ సభ పెట్టి బి.సి డిక్లరేషన్ చేసి స్థానిక సంస్థల్లో బి.సి లకు 42 శాతం రిజర్వేషన్లు కల్పిస్తామని ప్రకటించి కోర్టు సాకుతో చెప్పు దాన్ని పక్కకు నెట్టారు. పార్టీ పదవుల్లో, నామినేటెడ్ పదవుల్లో కూడా తెలంగాణలో బి.సి లకు మొండి చేయి చూపిస్తున్నారు. బిజెపి, కాంగ్రెస్ పార్టీలు ఆయా సందర్భాల్లో ఓట్ల కోసమే బి.సి జపం చేస్తున్నారనే సత్యాన్ని బి.సి సమాజం గుర్తించనంతకాలం, ఒబిసి శత్రువు ఎవరో మిత్రువు ఎవరో బోధపడనంతకాలం దోపిడీకి గురవుతూనే ఉంటారు. ఇప్పటి వరకు ఉత్పత్తి శక్తిగా ఉండి, దేశానికి సర్వ చాకిరి చేస్తూ ఆధిపత్య దోపిడి కులాల పార్టీలకు ఓటు బ్యాంక్ గా ఉపయోగపడిన బి.సి సమాజం స్వతంత్ర బి.సి శక్తిగా, రాజకీయ శక్తిగా ఎదిగిన నాడే విముక్తి జరుగుతుంది. అసందర్భంగా భావోద్వేగంతో పుట్టిన బొద్దింకల పార్టీ పోరులో సైతం ఒబిసి యువతే కీలకపాత్ర పోషించింది. తాత్కాలిక పోరాటంలో పాల్గొనే బి.సి యువత గత 70 ఏండ్లుగా జరుగుతున్న బి.సి హక్కుల పోరాటంలో ఎందుకు పాల్గొనలేకపోయారో ఆలోచన చేయాలి. బి.సి యువతను బి.సి హక్కుల ఉద్యమంలో భాగస్వామ్యం చేయడంలో బి.సి నాయకత్వం ఎక్కడ విఫలమైందో కూడా అధ్యయనం చేసి ముందుకు సాగాల్సిన అవసరముంది. ఈ రోజు మండల్ దినోత్సవాన్ని జరుపుకుంటున్న వారందరూ సామాజిక న్యాయ చరిత్రను చదివి, మన పరిపాలనా వ్యవస్థలోని ప్రతి స్థాయిలో అందరికీ సమాన ప్రాతినిధ్యం ఆధారంగా ఒక సమానత్వ సమాజాన్ని నిర్మించడానికి తమ జీవితాలను అంకితం చేసిన వారందరినీ స్మరించుకుంటారని ఆశిస్తున్నాము. అది మాత్రమే దేశంలో శాంతిని నెలకొల్పి, ప్రజాస్వామ్యాన్ని బలోపేతం చేస్తుంది.



సాయిని నరేందర్ న్యాయవాది
సామాజిక, రాజకీయ విశ్లేషకులు
9701916091

# మా గ్రాండ్ ఫాదర్ పల్లా జాన్ రాములు సేవలను ఆదర్శంగా తీసుకుంటా : పల్లా హాసిని

**- ఖమ్మం నగరంలో ఘనంగా పళ్ళ హాసిని జన్మదిన వేడుకలు..**

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 6(భద్రాద్రి న్యూస్):** పేదల పక్షపాతి, ప్రజా నాయకులు దివంగత పల్లా జాన్ రాములు మనుమ రాలు, ప్రముఖ సమాజ సేవకుడు పల్లా కిరణ్ కుమార్తె పల్లా హాసిని పుట్టినరోజు సందర్భంగా నిరుపేద అనాధ బాలికలకు శానిటరీ పాడ్స్ పదాలకు నూతన పాదరక్షలు, పంపిణీ చేసి, బాలికల మధ్య కేక్ కట్ చేసి, వారికి మిఠాయిలు పంపిణీ చేసి అనాధ బాలికలకు అండగా నిలిచారు. గత 20 సంవత్సరాలుగా వివిధ వర్గాల ప్రజల కోసం అనేక సేవా కార్యక్రమాలు ఉదాహరణకు సంవత్సరానికి 2 రెండు సార్లు ఉచిత మోగా వైద్య శిబిరం నిర్వహణ, , కరోనా సమయంలో 3000 మందికి మామిడికాయ పచ్చడి పంపిణీ, ప్రైవేటు టీచర్స్ పేదలకు బియ్యం, నిత్యవసర



సరుకులు పంపిణీ, వరదల సమయంలో నిత్యం అందుబాటులో ఉంటూ వరద బాధితులకు ఆహారం, నీరు, నిత్యవసర సరుకులు దుస్తుల పంపిణీ.. ఇలా అన్ని వర్గాల ప్రజలకు అనేక సందర్భాల్లో అన్న దానాలు, నిరుపేద విద్యార్థిని, విద్యార్థులకు ప్రాథమిక మరియు ఉన్నత విద్య కొరకు ఆర్థిక సహాయం. వృద్ధులకు,



వికలాంగులకు, మహిళలకు, అనాధ బాలబాలికలకు యువతకు నిత్యం అనేక విధాలుగా అండగా ఉంటూ సహాయ సహకారాలు అందిస్తు అండగా ఉండడం మాటల్లో చెప్పలేనిదని ఆమె అన్నారు. ఖమ్మం జిల్లా కేంద్రంలో పలు ప్రాంతాలలో పల్లా హాసిని జన్మదిన వేడుకలు ఘనంగా జరిగాయి.

# డయల్ 112 ప్రారంభం.. అందుబాటులోకి 18 రకాల సేవలు..

**హైదరాబాద్, ఆగస్టు 6(భద్రాద్రి న్యూస్):** తెలంగాణలో డయల్ 112 సేవలను రాష్ట్ర డీజీపీ సీవీ ఆనంద్ కమాండ్ కంట్రోల్ సెంటర్ నుంచి బుధవారం ప్రారంభించారు. ఈ సందర్భంగా డీజీపీ మాట్లాడారు. డయల్ 112 ద్వారా 18 రకాల సేవలు అందుబాటులోకి వస్తాయని వెల్లడించారు. న్యాయసాయం, వైద్యసాయం, సైబర్‌సాయం అనేక సమస్యల పరిష్కారాలకు డయల్ 112 పరిష్కార మార్గమని వ్యాఖ్యానించారు. డయల్ 112కు ఫోన్ చేసినప్పుడు పోలీసులు దానిని ఎట్టి పరిస్థితుల్లోనూ తిరస్కరించడానికి వీల్లేదని స్పష్టం చేశారు. ఒకే వ్యవస్థలోకి పోలీస్, ఫైర్, అంబులెన్స్ సేవలు, ౧+×జ–జజ నుంచి డయల్ 112 సేవలను పర్యవేక్షిస్తామని డీజీపీ తెలిపారు. ప్రజల భద్రత, అత్యవసర స్పందన సామర్థ్యాన్ని మరింత బలోపేతం చేయడమే తమ లక్ష్యమని వెల్లడించారు. డయల్ 112 ఫోన్ రాగానే కాలర్ లొకేషన్ కోసం అడ్వాన్స్ ఆల్స్ వాడుతున్నామని పేర్కొన్నారు. డ్రోన్ బెస్డ్ టెక్నికల్ సిస్టంను త్వరలోనే తెలంగాణ పోలీసులు ఉపయోగిస్తారని వివరించారు. డ్రోన్ టీమ్‌ను సైతం ఏర్పాటు చేయబోతున్నామని చెప్పుకొచ్చారు. డయల్ 112 అనేది 3.0 వర్షన్‌గా ఉంటుందని తెలిపారు.

**టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తెస్తాం..**

యువ ఏపీఎస్‌లు, ఏఐ టెక్నాలజీ వాడే వారిని ఇందులో భాగస్వామ్యం చేయబోతున్నామని డీజీపీ ఆనంద్ పేర్కొన్నారు. బేసిక్ పోలీసింగ్ లాగా టెక్నాలజీ పోలీసింగ్‌ను అమల్లోకి తీసుకువస్తున్నామని వ్యాఖ్యానించారు. కమాండ్ కంట్రోల్ సెంటర్ టవర్ – దీలో రెండు ఫ్లోర్‌లను డయల్ 112కి కేటాయించామని తెలిపారు. డయల్ 100ను 2013లో కొంపల్లిలో GVK వారి సాయంతో ప్రారంభించామని ప్రస్తావించారు. వివిధ అత్యవసరాలకు ఒకే నంబర్ ఉండాలని గతంలో కేంద్రప్రభుత్వం సూచించిందని వెల్లడించారు. తెలంగాణ ఏర్పడిన తర్వాత టెక్నికల్ డెవలప్‌మెంట్ చేస్తూ వచ్చామని అన్నారు. ఇటీవల ఏఐ వచ్చాక అనేక పనులు సులువుగా అయిపోతున్నాయని డీజీపీ ఆనంద్ వెల్లడించారు.

# పారిశ్రామిక విద్యా పర్యటనలో యస్.బి.ఐ.టి. విద్యార్థులు

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 6(భద్రాద్రి న్యూస్):**

విద్యార్థుల్లో సృజనాత్మకత, ఆవిష్కరణాత్మక ఆలోచనలు, స్టార్టప్ వ్యవస్థ, ఇంక్యుబేషన్, హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లపై అవగాహన కల్పించే లక్ష్యంతో తమ కళాశాల విద్యార్థులు హైదరాబాద్‌లోని ప్రముఖ ఆవిష్కరణ కేంద్రాలైన ఉయ్-హబ్, టి-హబ్, టి-వర్క్స్ లను పారిశ్రామిక విద్యా పర్యటనలో భాగంగా సందర్శించారని కళాశాల ఛైర్మన్ గుండాల కృష్ణ తెలిపారు. ఈ సందర్భంగా ఆయా సంస్థల నిపుణులు విద్యార్థులకు స్టార్టప్‌ల స్థాపన, ఇంక్యుబేషన్ ప్రక్రియ, వినూత్న ఆలోచనలను వ్యాపార అవకాశాలుగా మలచే విధానం, ప్రభుత్వ ప్రోత్సాహక పథకాలు, పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా నైపుణ్యాలను అభివృద్ధి చేసుకోవాల్సిన అవసరాన్ని వివరించారు. హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లు విద్యార్థుల సమస్య పరిష్కార సామర్థ్యాన్ని, జట్టుగా పనిచేసే నైపుణ్యాన్ని, సృజనాత్మక ఆలోచనలను పెంపొందించడంలో కీలక పాత్ర పోషిస్తాయని కళాశాల సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ డా|| జి. ధాత్రి తెలిపారు. టి-వర్క్స్ లో అత్యాధునిక ప్రోటోటైపింగ్ సదుపాయాలు, డిజైన్ మరియు తయారీ సాంకేతికతలను విద్యార్థులు ప్రత్యక్షంగా పరిశీలించారు.

కళాశాల వైస్-ఛైర్మన్ కె. శ్రీచైతన్య మాట్లాడుతూ ఉయ్-హబ్‌లో మహిళా పారిశ్రామికవేత్తలకు అందిస్తున్న ప్రోత్సాహక కార్యక్రమాల గురించి తెలుసుకోగా, టి-హబ్‌లో స్టార్టప్‌ల అభివృద్ధి, మెంటరింగ్, పెట్టుబడి అవకాశాలు, ప్రపంచ స్థాయి ఇంక్యుబేషన్ విధానాలపై విద్యార్థులు సమగ్ర అవగాహన పొందారని తెలిపారు. ఈ



పారిశ్రామిక విద్యా పర్యటన ద్వారా విద్యార్థులు నూతన ఆవిష్కరణలు, వ్యవస్థాపకత (ఎంట్రప్రెన్యూవర్షిప్), పరిశోధన, సాంకేతిక పరిజ్ఞానం పట్ల మరింత ఆసక్తిని పెంపొందించుకున్నారని, భవిష్యత్తులో హ్యాకథాన్‌లు, ఐడియాథాన్‌లు, స్టార్టప్ కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొనేందుకు ఇది ఎంతో దోహదపడుతుందని కళాశాల ప్రిన్సిపాల్ డా|| జి. రాజ్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల అకడమిక్ డైరెక్టర్స్ గుండాల ప్రవీణ్ కుమార్, గంధం




శ్రీనివాసరావు, డా|| ఎ.వి.వి. శివ ప్రసాద్, ఇన్నోవేషన్ సెల్ ఇన్‌ఛార్జ్ పి. అశ్విని, టి.పి.ఒ. డా|| యన్. సవిత తదితరులు పాల్గొన్నారు.

# బొమ్మ సత్యప్రసాద్ మృతి పట్ల మాజీ ఎంపీ నామ సంతాపం

**- బొమ్మ రాజేశ్వరరావు ను ఫోన్లో పరామర్శించిన మాజీ ఎంపీ నామ**



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 6(భద్రాద్రి న్యూస్):** ఖమ్మం నగరానికి చెందిన ప్రముఖ పారిశ్రామికవేత్త, విద్యాసంస్థల అధినేత బొమ్మ రాజేశ్వరరావు కుమారుడు బొమ్మ విద్యా సంస్థల వైస్ ఛైర్మన్ బొమ్మ సత్యప్రసాద్ అకాల మరణం పట్ల బీఆర్ఎస్ మాజీ లోక్‌సభ పక్షనేత, ఖమ్మం మాజీ ఎంపీ నామ నాగేశ్వరరావు విచారం వ్యక్తం చేశారు. విషయం తెలుసుకున్న నామ బొమ్మ రాజేశ్వరరావు కు ఫోన్ చేసి మాట్లాడి ధైర్యం చెప్పి పరామర్శించారు అలానే సత్యప్రసాద్ మృతి పట్ల వారి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తూ, ఈ విషాదాన్ని తట్టుకునే మనోధైర్యాన్ని ప్రసాదించాలని భగవంతుడిని ప్రార్థించారు. సత్యప్రసాద్ ఆత్మకు శాంతి చేకూరాలని ఆయన ఆకాంక్షించారు.

## బొమ్మ సత్య ప్రసాద్ పార్థీవ దేహానికి నివాళులర్పించిన ఎమ్మెల్సీ తాతా మధుసూదన్



**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్):** అనారోగ్యంతో అకాల మరణం చెందిన బొమ్మ సత్య ప్రసాద్ భౌతిక దేహానికి ఎమ్మెల్సీ తాతా మధుసూదన్ సందర్శించి ఘనంగా నివాళులు అర్పించారు. అనంతరం ఆయన బొమ్మ రాజేశ్వర రావును, వారి కుటుంబ సభ్యులను పరామర్శించి తమ ప్రగాఢ సానుభూతిని తెలియజేశారు. ఈ కష్ట సమయంలో కుటుంబ సభ్యులకు భగవంతుడు మనోధైర్యాన్ని ప్రసాదించాలని ఆకాంక్షించారు.

## హార్వెస్ట్‌లో విద్యార్థి నాయకుల ప్రమాణస్వీకారోత్సవం

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 6(భద్రాద్రి న్యూస్):** స్థానిక హార్వెస్ట్ పాఠశాలలో జరిగిన సమూనా ఎన్నికలలో గెలుపొందిన అభ్యర్థుల ప్రమాణ స్వీకార మహోత్సవం నేడు నిర్వహించవైనది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా స్థంభాద్రి హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ యూరాలజిస్ట్ డా॥ జి.రాఘవేంద్ర అలాగే హార్వెస్ట్ విద్యాసంస్థల కరస్పాండెంట్ పి.రవిమారుత్ , ప్రిన్సిపల్ ఆర్.పార్వతిరెడ్డి పాల్గొన్నారు. ఎన్నికలలో గెలుపొందిన విద్యార్థులను సీనియర్ బాలికల ప్రతినిధిగా పి.తమన్న, సీనియర్ బాలుర ప్రతినిధిగా అర్జున్ కాగా అదేవిధంగా జూనియర్ బాలికల ప్రతినిధిగా గా ఎస్.అక్షర, జూనియర్ బాలుర ప్రతినిధిగా బి.అనిల్ కుమార్ లచే ప్రమాణ స్వీకారం చేయించారు.అదేవిధంగా వివిధ సాంస్కృతిక కార్యక్రమ నిర్వాహకులుగా ఎన్నుకోబడిన అభ్యర్థులచే కూడా ప్రమాణ స్వీకారం చేయించారు. హోమ్ ఇ డిసిప్లెన్ సెక్రటరీగా సి.హెచ్. భార్గవ్, అసిస్టెంట్ హోమ్ సెక్రటరీగా కె.సుచేత్ యాదవ్, స్పోర్ట్స్ సెక్రటరీగా జీవన్ ఖురేషి, అసిస్టెంట్ స్పోర్ట్స్ సెక్రటరీగా ఎం.డి.అయాన్ అహ్మద్, లిటరీ సెక్రటరీగా వి.ధీరజ్ విహారి, అసిస్టెంట్ లిటరీ సెక్రటరీగా ఆదిత్య బండారు, లింగ్వా ఫ్రాంకా సెక్రటరీగా జి.తేజల్, అసిస్టెంట్ లింగ్వా ఫ్రాంకా సెక్రటరీగా టి.శ్రీచరణ్, కల్చరల్ సెక్రటరీగా ఎస్.మనస్విని, అసిస్టెంట్ కల్చరల్ సెక్రటరీలుగా పి.జస్విత, జి.జ్యోత్స్న, జి.దివిజ, ఎన్విరాన్మెంటల్ సెక్రటరీగా జె.హరిప్రియ, అసిస్టెంట్ ఎన్విరాన్మెంటల్ సెక్రటరీగా జి.విరాట్ కార్తిక్, జూనియర్ డిసిప్లెన్ సెక్రటరీలుగా చరణ్ కుమార్, వి.అక్షర్, కె.అనురాగ్, ఆర్.వెంకట భాసు, వి.వినయ్ కార్తికేయ, ఎస్.ఫమీన్ లచే కూడా ప్రమాణ స్వీకారం చేయించారు.అనంతరం ముఖ్యఅతిథిగా విచ్చేసిన ప్రముఖ స్థంభాద్రి హాస్పిటల్ డైరెక్టర్, ప్రముఖ యూరాలజిస్ట్ డా॥ జి.రాఘవేంద్ర విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఎంతో ఉత్సాహ పూరిత వాతావరణం లో విద్యార్థి నాయకులకు జరుగుతున్న ప్రమాణ స్వీకార మహోత్సవం మరింత ఉత్సాహాన్ని నింపేదిగా ఉందని, ఆసక్తి రేకెత్తించే విధంగా ఎన్నుకున్న ఈనాటి ఈ విద్యార్థి నాయకులే రేపటి నాయకులు కాబట్టి, నాయకుడు అంటే ఎలా ఉండాలి, నాయకత్వ లక్షణాలు ఎలా పెంపొందించుకోవాలి అనే విషయాన్ని గెలుపొందిన అభ్యర్థులకు తెలియజేశారు. భవిష్యత్తులో విద్యార్థులు ప్రొఫెషనల్ గానే కాక సేవారంగంలో కూడా పాల్గొని సమాజ అభివృద్ధిలో పాలుపంచుకోవాలని కోరారు.కరస్పాండెంట్ పి. రవి మారుత్ మాట్లాడుతూ విద్యార్థి నాయకులకు అభినందనలు తెలియజేస్తూ, మన హక్కుల పట్ల, బాధ్యతల పట్ల అవగాహన కలిగి ఉండాలని, అలాగే సామాజిక అంశాల పట్ల జాగురూకతతో ఉండాలని తెలియజేశారు. నియముక్తైన వారికి ప్రిన్సిపల్ పార్వతి రెడ్డి అభినందనలు తెలియజేస్తూ, భావవ్యక్తీకరణ, వ్యక్తిగత క్రమశిక్షణ, నిజాయితీ, సమయపాలన, ఇతరులతో కలుపుగోలుతనం గల వ్యక్తులు, నాయకులుగా ఉన్న సమాజం అభివృద్ధి సాధిస్తుందని అన్నారు. ఈ కార్యక్రమంలో వైస్. ప్రిన్సిపల్ నాగేశ్వరావు, సోషల్ డిపార్ట్మెంట్ ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు మరియు ఇతర సిబ్బంది పాల్గొన్నారు.







## ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకల్లో పాల్గొన్న మున్సిపల్ చైర్పర్సన్ సామినేని సుజాత





**మధిర, ఆగస్టు 6(భద్రాద్రి న్యూస్):** తెలంగాణ విద్య సిద్ధాంతకర్త ప్రొఫెసర్ జయశంకర్ జన్మదిన వేడుకలు మధిర ప్రభుత్వ జూనియర్ కళాశాలలో ప్రిన్సిపాల్ శంకర్ గారు ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా మున్సిపల్ చైర్ పర్సన్ సామినేని సుజాత గారు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్ గారి చిత్రపటానికి పూలమాలవేసి నివాళు లర్పించినారు ఈ కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్ పర్సన్ కోనదని కుమార్ కౌన్సిలర్లు దోర్నాల శిరీష, రమణ నాయక్, వనమా సూరి, జూనియర్ కళాశాల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

## ప్రభుత్వ జూనియర్ కళాశాల, నయాబజార్, ఖమ్మం నందు "అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు భవిష్యత్ సంసిద్ధ విద్య".

**ఖమ్మం ప్రతినిధి, ఆగస్టు 6(భద్రాద్రి న్యూస్):** ప్రభుత్వ జూనియర్ కళాశాల, నయాబజార్, ఖమ్మం నందు "అభివృద్ధి చెందుతున్న తెలంగాణకు భవిష్యత్ సంసిద్ధ విద్య". జిల్లా స్థాయి రెండు రోజులు (06/8/2026 మరియు 7/8/2026) అధ్యాపకులకు వృత్తి నైపుణ్యాభివృద్ధి కార్యక్రమం నిర్వహించ బడుచున్నది. ఈ కార్యక్రమంలో రసాయన శాస్త్రం, వృక్షశాస్త్రం, అర్థశాస్త్రం మరియు చరిత్ర నూతనంగా రూపొందించిన పాఠ్యాంశాల మీద ఖమ్మం జిల్లా ప్రభుత్వ కళాశాలలలో పని చేస్తున్న అధ్యాపకులకు నిపుణులైన అధ్యాపకులచే అవగాహన కల్పించటం జరుగుచున్నది. ఈ కార్యక్రమంలో 98 మంది అధ్యాపకులు పాల్గొన్నారు.ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన జిల్లా ఇంటర్మీడియట్ విద్యాశాఖాధికారి . రవిబాబు మాట్లాడుతూ నూతనంగా రూపొందించిన పాఠ్యాంశాలను అవగాహన చేసుకొని విద్యార్థులకు మంచి బోధన చేయాలని కోరారు. తెలంగాణ ప్రభుత్వం ఇంటర్మీడియట్ కళాశాలకు డిజిటల్ బోర్డులను అందించింది. వీటిని అధ్యాపకులు ఉపయోగించి విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానాన్ని అందించాలని కోరినారు. ప్రథమ మరియు ద్వితీయ సంవత్సర విద్యార్థులకు ప్రతిరోజు సైన్స్ ప్రయోగాలను నిర్వహించాలని కోరారు. సైన్స్ ప్రయోగాలు చేయుటవలన విశ్లేషణాత్మక మరియు తార్కిక ఆలోచనా సామర్థ్యం అభివృద్ధి చెందుతుంది, సమస్యలను పరిష్కరించే నైపుణ్యం పెరుగుతుందని తెలియ జేశారు.ఈ కార్యక్రమంలో నయాబజార్ కళాశాల ప్రిన్సిపాల్ యన్ ధనమ్మ మరియు జిల్లా రిసోర్స్ పరసన్స్ రసాయన శాస్త్రం నుండి కె విజయలక్ష్మి మరియు టి కిరణ్ , వృక్షశాస్త్రం నుండి సి హెచ్ వెంకటేశ్వర్లు, జె వెంకన్న, అర్థశాస్త్రం నుండి బి రామయ్య , కె శ్రీనివాస్. చరిత్ర నుండి జి లక్ష్మయ్య మరియు టి శ్రీనివాస్ పాల్గొన్నారు.







## జయశంకర్ ఆశయసాధనకు కృషి చేయాలి

**- సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు**




**కారేపల్లి, ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కారేపల్లి మండలం ఉసిరికాయలపల్లి గ్రామపంచాయతీ కార్యాలయంలో ఘనంగా కార్యక్రమం నిర్వహించారు. గ్రామ సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు మాట్లాడుతూ, ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధన కోసం ప్రొఫెసర్ జయశంకర్ జీవితాంతం అవిశ్రాంతంగా పోరాటం చేశారని అన్నారు. తెలంగాణ ప్రజలకు జరిగిన అన్యాయాలను శాస్త్రీయ ఆధారాలతో దేశం దృష్టికి తీసుకెళ్లి, ప్రత్యేక రాష్ట్ర ఉద్యమానికి సిద్ధాంతపరమైన బలాన్ని అందించారని పేర్కొన్నారు. విద్యార్థులు, యువతలో తెలంగాణ ఆత్మగౌరవ భావనను పెంపొందిస్తూ దశాబ్దాల పాటు ఉద్యమానికి దిశానిర్దేశం చేశారని కొనియాడారు. ప్రొఫెసర్ జయశంకర్ ఆశయాలు, సిద్ధాంతాలను ప్రతి ఒక్కరూ ఆచరిస్తూ సమానత్వం, సామాజిక న్యాయం, తెలంగాణ అభివృద్ధి కోసం కృషి చేయాలని సర్పంచ్ గుగులోత్ వరలక్ష్మి రాజు పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో గ్రామపంచాయతీ సెక్రెటరీ నిరంజన్, ప్రజాప్రతినిధులు, వార్డు సభ్యులు, అధికారులు, గ్రామ పెద్దలు, యువకులు, గ్రామస్థులు పాల్గొని ప్రొఫెసర్ జయశంకర్‌కు ఘనంగా నివాళులర్పించారు.

## మార్పు కోసం సిపిఐ పోరాటం...

- సంక్లిష్ట ఆర్థిక పరిస్థితుల్లో భారత్.. ముప్పులో ప్రజాస్వామ్యం
- సెప్టెంబర్ 1న ఢిల్లీలో లక్షలాదిమందితో భారీ ప్రదర్శన నిర్వహిస్తామని వెల్లడి
- సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు
- తల్లంపాడులో ప్రారంభమైన ప్రజా చైతన్య యాత్ర

**పాలేరు, ఆగస్టు 6(భద్రాద్రి న్యూస్):** దేశం ప్రస్తుతం సంక్లిష్ట ఆర్థిక పరిస్థితులను ఎదుర్కొంటోందని, కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న విధానాల కారణంగా ప్రజాస్వామ్యం ముప్పులో పడిందని సిపిఐ జాతీయ సమితి సభ్యుడు భాగం హేమంతరావు అన్నారు. మోడీ ప్రభుత్వం అమలు చేస్తున్న ఆర్థిక విధానాలు సంపన్న వర్గాలకు సానుకూలంగా మారడంతో పేదలు మరింత పేదలవుతున్నారని ఆయన విమర్శించారు.సిపిఐ జాతీయ సమితి పిలుపు మేరకు నిర్వహిస్తున్న ప్రజా చైతన్య యాత్ర గురువారం ఖమ్మం రూరల్ మండలం తల్లంపాడులో ఎర్రజెండాల రెపరెపలు, డప్పుల మోతలు, నినాదాల మధ్య ప్రారంభమైంది. ఈ సందర్భంగా సిపిఐ జిల్లా కార్యదర్శి దండి సురేష్ అధ్యక్షతన జరిగిన సభలో భాగం హేమంతరావు మాట్లాడుతూ...దేశంలో పెరిగిన సంపద కేవలం కొద్దిమంది కార్పొరేట్ శక్తుల చేతుల్లోనే బంధీ అయిందని, ఆర్థిక అసమానతలు మునుపెన్నడూ లేనంతగా పెరిగిపోయాయని అన్నారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఆర్థిక విధానాల కారణంగా దేశ అప్పులు విపరీతంగా పెరిగిపోయాయని పేర్కొన్నారు. మోడీ అధికారంలోకి వచ్చేనాటికి దేశ అప్పు రూ.55 లక్షల కోట్లు ఉండగా, ప్రస్తుతం అది రూ.201 లక్షల కోట్లకు చేరిందన్నారు. దేశం ఆర్థికంగా పతన అంచున ఉన్నప్పటికీ, నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా దేశాన్ని చూపిస్తూ ప్రజలను మోసం చేస్తున్నారని ఆరోపించారు.ధరల నియంత్రణపై ప్రభుత్వం పూర్తిగా పట్టుకోల్పోయిందని, నిత్యావసర వస్తువుల ధరలు విపరీతంగా పెరగడంతో సామాన్య ప్రజలు బ్రతకలేని పరిస్థితి నెలకొందన్నారు. నిత్యావసర వస్తువులను నిల్వ చేసి కృత్రిమ కొరత సృష్టిస్తున్నారని ఆరోపించారు.

ప్రతి ఏడాది రెండు కోట్ల ఉద్యోగాలు కల్పిస్తామని అధికారంలోకి వచ్చిన మోడీ ప్రభుత్వం ఉద్యోగాల కల్పన విషయాన్ని పూర్తిగా మరిచిపోయిందని, దేశంలో నిరుద్యోగం అత్యంత ప్రమాదకర స్థాయికి చేరిందన్నారు. నాలుగు లేబర్ కోడ్లు, సాగు చట్టాలు కేవలం అంబానీ, అదానీల వంటి కార్పొరేట్ సంస్థల ప్రయోజనాల కోసమే తీసుకొచ్చారని, సాగు చట్టాల కారణంగా వ్యవసాయ రంగం మరింత సంక్షోభంలో కూరుకుపోయిందన్నారు.

రైతులకు గిట్టుబాటు ధర లభించడం లేదని, గ్రామీణ ప్రాంతాల్లో ఉపాధి అవకాశాలు తగ్గిపోయాయని, వీ బి జీ--రాంజీ పథకాన్ని రద్దు చేయాలని డిమాండ్ చేశారు. జంతర్‌మంతర్ వద్ద ఆందోళన చేస్తున్న విద్యార్థులు, యువతపై బుల్లెట్లు ప్రయోగించడం దారుణమని, దీనిపై కేంద్ర ప్రభుత్వం క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు.మోడీ ప్రభుత్వం అనుసరిస్తున్న ఏకపక్ష, నియంతృత్వ విధానాల వల్ల దేశంలో ప్రజాస్వామ్యం ప్రమాదంలో పడిందని, ప్రజాస్వామ్య పరిరక్షణ కోసం కమ్యూనిస్టులు పోరాడాల్సిన అవసరం ఏర్పడిందని హేమంతరావు పేర్కొన్నారు.






సిపిఐ జాతీయ పిలుపు మేరకు ఆగస్టు 6 నుంచి 15 వరకు దేశవ్యాప్తంగా ప్రజా చైతన్య యాత్రలు నిర్వహిస్తున్నామని, ఈ యాత్రల అనంతరం సెప్టెంబర్ 1న ఢిల్లీలో లక్షలాదిమందితో భారీ ప్రదర్శన నిర్వహిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిపిఐ రాష్ట్ర కంట్రోల్ కమిషన్ చైర్మన్, సిపిఐ జిల్లా సహాయ కార్యదర్శి జమ్ముల జితేందర్ రెడ్డి, రాష్ట్ర సమితి సభ్యులు ఏపూరి లతాదేవి, కొండపర్తి గోవిందరావు, సిద్ధినేని కర్ణకుమార్, మహమ్మద్ సలాం, బిజీ క్లైమేట్, అజ్మీర రామ్మూర్తి, ఖమ్మం రూరల్ మండల నాయకులు చిన్న వెంకటరెడ్డి, పుచ్చకాయల సుధాకర్, ఉన్నం బంగారం, చెరుకుపల్లి భాస్కర్, బానోతు రామ్‌కోటి, మామిండ్ల శ్రీనాథ్ రెడ్డి పగిళ్ళ వీరభద్రం తదితరులు పాల్గొన్నారు.

## తండ్రిని కోల్పోయిన చిన్నారుల కుటుంబానికి అండగా కాంగ్రెస్

### *100 కిలోల బియ్యం అందజేసిన గుడిపూడి తిరుమలరావు*



**కారేపల్లి, ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్):** ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా స్థానిక ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఆదేశాల మేరకు కాంగ్రెస్ నాయకుడు గుడిపూడి తిరుమలరావు కారేపల్లి మండలంలోని దుబ్బ తండా గ్రామపంచాయతీ పరిధిలోని మేకల తండాను సందర్శించారు. ఇటీవల రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన ఆంగోత్ రమేష్ కుటుంబ సభ్యులను పరామర్శించిన ఆయన, తండ్రిని కోల్పోయిన ఇద్దరు చిన్నారుల పరిస్థితిని తెలుసుకుని మానవతా దృక్పథంతో కుటుంబానికి 100 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గుడిపూడి తిరుమలరావు మాట్లాడుతూ, ఆంగోత్ రమేష్ కుటుంబానికి కాంగ్రెస్ పార్టీ ఎల్లప్పుడూ అండగా ఉంటుందని భరోసా ఇచ్చారు. చిన్నారుల భవిష్యత్తు ఉజ్వలంగా ఉండాలని ఆకాంక్షిస్తూ, వారికి అవసరమైన ప్రతి సహాయ సహకారం అందించేందుకు తాము సిద్ధంగా ఉంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో దుబ్బ తండా సర్పంచ్ ఆంగోత్ మత్రు, ఉప సర్పంచ్ భూక్యా నాగేశ్వరరావు, కాంగ్రెస్ నాయకులు జక్కుల కుమార్, చెరుకూరి రామారావు, భూక్యా కబీర్, గుగులోత్ రవీందర్, బానోత్ హతియా, గుగులోత్ కిషన్, భూక్యా ఉమామహేష్, మాలోత్ దస్రు, బానోత్ శంకర్, భూక్యా గణేష్, వార్డు సభ్యులు, కాంగ్రెస్ కార్యకర్తలు, గ్రామ పెద్దలు, గ్రామస్థులు పాల్గొన్నారు.

## వ్యాధుల నివారణకు ప్రత్యేక చర్యలు

*– సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ పర్యవేక్షణలో బ్లీచింగ్ పౌడర్ చల్లింపు*



**కారేపల్లి, ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్):** వర్షాకాలంలో అంటువ్యాధులు ప్రబలకుండా ముందస్తు జాగ్రత్త చర్యల్లో భాగంగా కారేపల్లి మండలంలోని గాదెపాడు గ్రామపంచాయతీ పరిధిలోని గాదెపాడు, ఒడ్డుగూడెం, చర్లపల్లి గ్రామాల్లో విస్తృతంగా బ్లీచింగ్ పౌడర్ చల్లింపు కార్యక్రమం చేపట్టారు. గ్రామ సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్, పంచాయతీ కార్యదర్శి వంకుడోత్ కుమార్ పర్యవేక్షణలో గ్రామపంచాయతీ సిబ్బంది ప్రతి వీధి, నీరు నిల్వ ఉండే ప్రాంతాలు, చెత్త కుప్పలు, మురుగు కాలువల పరిసరాల్లో బ్లీచింగ్ పౌడర్ చల్లి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. గ్రామంలో ఎక్కడా దోమలు, వ్యాధులు ప్రబలకుండా అన్ని ప్రాంతాల్లో ప్రత్యేకంగా బ్లీచింగ్ పౌడర్ చల్లేలా అధికారులు చర్యలు తీసుకున్నారు. ఈ సందర్భంగా సర్పంచ్ భూక్య రంజిత్ కుమార్ మాట్లాడుతూ, గ్రామ ప్రజల ఆరోగ్య పరిరక్షణే తమ ప్రధాన లక్ష్యమని అన్నారు. డెంగీ, మలేరియా, చికున్‌గున్యా వంటి సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిల్వ ఉండకుండా జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. గ్రామంలో పారిశుద్ధ్య నిర్వహణకు గ్రామపంచాయతీ నిరంతరం చర్యలు చేపడుతుందని తెలిపారు.

## జయశంకర్ ఆశయ స్ఫూర్తితో గ్రామాభివృద్ధికి కృషి

### పరిసరాల పరిశుభ్రత, పోషకాహారంపై ప్రజలకు అవగాహన కల్పించిన సర్పంచ్ బానోత్ హీరాలాల్






**కారేపల్లి, ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్):** తెలంగాణ సిద్ధాంతకర్త ప్రొఫెసర్ కొత్తపల్లి జయశంకర్ జయంతి సందర్భంగా కారేపల్లి మండలం భాగ్యనగర్ తండా గ్రామపంచాయతీలో జయంతి వేడుకలతో పాటు పరిశుభ్రత, పోషకాహారం, ప్రజారోగ్యంపై అవగాహన కార్యక్రమం నిర్వహించారు.ఈ సందర్భంగా ప్రొఫెసర్ జయశంకర్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళు లర్పించిన గ్రామ సర్పంచ్ బానోత్ హీరాలాల్ మాట్లాడుతూ, తెలంగాణ రాష్ట్ర సాధనే లక్ష్యంగా జీవితాన్ని అంకితం చేసిన జయశంకర్ ఆశయాలు, ఉద్యమ స్ఫూర్తి ప్రతి ఒక్కరికీ ఆదర్శమని అన్నారు. ఆయన ఆశయాలకు అనుగుణంగా గ్రామపంచాయతీ పరిధిలో అన్ని వర్గాల అభివృద్ధికి కృషి చేస్తున్నామని తెలిపారు.అనంతరం నిర్వహించిన ఆరోగ్య అవగాహన కార్యక్రమంలో సర్పంచ్ మాట్లాడుతూ, గ్రామంలోని ప్రతి కుటుంబం తమ ఇంటి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, సురక్షితమైన మంచినీటిని వినియోగించాలని, పోషకాహారం తీసుకోవాలని సూచించారు. గర్భిణీలు, బాలింతలు, చిన్నారుల ఆరోగ్యంపై ప్రత్యేక శ్రద్ధ వహించాలని, ఆశ కార్యకర్తలు, అంగన్‌వాడీ సిబ్బంది సూచనలు తప్పనిసరిగా పాటించాలని కోరారు. ఈ కార్యక్రమంలో పంచాయతీ కార్యదర్శి అనిల్ కుమార్, ఉప సర్పంచ్ భిక్కులాల్, వార్డు సభ్యులు గాంధీ, భూలి, మహేష్, నాగేశ్వరరావు, కిషన్, నాయకుడు ఈర్య, అంగన్‌వాడీ ఉపాధ్యాయులు, ఆశ కార్యకర్తలు, గర్భిణీలు, తల్లులు, పంచాయతీ సిబ్బంది రాందాస్ తదితరులు పాల్గొన్నారు.

## దిశదిన ఖర్మకు 100 కిలోల బియ్యం అందజేత

### ఎమ్మెల్యే అనుచరుడు ఎస్.ఎన్. నాయక్ సేవాభావం



**సింగరేణి, ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్):** సింగరేణి మండలంలోని అప్పాయిగూడెం గ్రామపంచాయతీ పరిధి తూలిస్య తండాకు చెందిన గుగులోత్ బుజ్జి ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా, ఆయన దిశదిన ఖర్మ సందర్భంగా ఎమ్మెల్యే అనుచరుడు ఎస్.ఎన్. నాయక్ కుటుంబానికి 100 కిలోల బియ్యాన్ని అందజేశారు. ఈ కార్యక్రమం సర్పంచ్ దండు ప్రవీణ్ ఆధ్వర్యంలో నిర్వహించారు.ఈ సందర్భంగా మృతుడి కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి వ్యక్తం చేసిన ఎస్.ఎన్. నాయక్, కష్టకాలంలో అండగా నిలవడం ప్రతి ఒక్కరి సామాజిక బాధ్యత అని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుంజా వెంకటేశ్వర్లు, వాంకుడోత్ లక్ష్మణ్, చింత రాధాకృష్ణ, తోటమల్ల వెంకటేశ్వర్లు, భూక్యా కాసన్న, భూక్యా రాములు, తోటమల్ల ప్రవీణ్ తదితరులు, గ్రామస్థులు పాల్గొన్నారు.

# గ్రామాలను ముంచెత్తుతున్న బెల్ట్ షాపులు

**- కిరాణా దుకాణాలే అడ్డాగా గుట్టుచప్పుడు కాకుండా మద్యం విక్రయాలు**

**- ఎమ్మార్పీకి మించి దోపిడీ.. యువత వ్యసనాల బారిన.. ఫిర్యాదులున్నా కరువైన తనిఖీలు**

**కారేపల్లి, ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్):** కారేపల్లి మండలంలోని గ్రామాల్లో అక్రమ మద్యం విక్రయాలు రోజురోజుకు విస్తరిస్తున్నాయి. అధికారిక మద్యం దుకాణాల నుంచి మద్యం గ్రామాలకు అక్రమంగా తరలించి కిరాణా దుకాణాలు, ఫాస్ట్‌ఫుడ్ కేంద్రాల ముసుగులో బెల్ట్ షాపులు నిర్వహిస్తున్నారనే ఆరోపణలు వెల్లువెత్తుతున్నాయి. రాత్రి వేళల్లో ఆటోలు, ద్విచక్ర వాహనాల ద్వారా మద్యం గ్రామాలకు చేరవేస్తూ బహిరంగంగానే విక్రయాలు సాగిస్తున్నా పర్యవేక్షణ కొరవడిందని స్థానికులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. భాగ్యనగర్ తండా, లావు ద్య తండా, ఉసిరికాయలపల్లి, సూర్యా తండా, సీతారాంపురం, కారేపల్లి, వెంకట్య తండా , మాదారం, చీమలపాడు తదితర గ్రామాల్లో బెల్ట్ షాపులు యథేచ్ఛగా నడుస్తున్నాయని గ్రామస్థులు చెబుతున్నారు. కొన్ని చోట్ల మద్యం సేవించేందుకు ప్రత్యేకంగా కూర్చునే ఏర్పాట్లు చేసి చిన్నపాటి మద్యం కేంద్రాలుగా మార్చినట్లు ఆరోపిస్తున్నారు.

### ఎమ్మార్పీకి మించి వసూళ్లు

ప్రతి క్వార్టర్ సీసాపై రూ.15 నుంచి రూ.30 వరకు అదనంగా వసూలు చేస్తున్నారని గ్రామస్థులు ఆరోపిస్తున్నారు. రోజువారీ కూలీల సంపాదనలో అధిక భాగం మద్యం కోసమే ఖర్చవుతుండటంతో పేద కుటుంబాలు ఆర్థికంగా కుదేలవుతున్నాయని వాపోతున్నారు. మద్యం సులభంగా అందుబాటులో ఉండటంతో యువత వ్యసనాలకు బానిసలవుతుండగా, చదువులకు దూరమవుతున్నారని గ్రామ పెద్దలు ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. అప్పులు చేసి మద్యం సేవించడం, కుటుంబ కలహాలు పెరగడం వంటి పరిణామాలు ఆందోళన కలిగిస్తున్నాయని పేర్కొంటున్నారు. ఇప్పటికే గుడుంబా సమస్యతో ఇబ్బందులు పడుతున్న గ్రామాల్లో ఇప్పుడు బెల్ట్ షాపులు మరింత విస్తరించడం మహిళల్లో ఆగ్రహానికి కారణమైంది.

### 'ఆటోల్లో మద్యం తరలింపునకు అనుమతి లేదు'

వైన్ షాపుల నుంచి ఆటోలలో మద్యం తరలించేందుకు ఎలాంటి అనుమతులు ఇవ్వలేదని ఎక్సైజ్ శాఖ సీఐ ప్రశాంతి తెలిపారు. అక్రమ రవాణాపై సమాచారం అందితే వెంటనే చర్యలు తీసుకుంటామని, సమాచారం ఇచ్చిన వారి వివరాలు గోప్యంగా ఉంచుతామని చెప్పారు. ఇప్పటికే బెల్ట్ షాపులు నిర్వహిస్తున్న కొందరిపై కేసులు నమోదు చేశామని, రేపటి నుంచి ప్రతి గ్రామంలో ప్రత్యేక తనిఖీలు నిర్వహిస్తామని వెల్లడించారు.

### ఫిర్యాదులున్నా చర్యలేవి?

అక్రమ మద్యం విక్రయాలపై గ్రామస్థులు పలుమార్లు ఫిర్యాదులు చేసినప్పటికీ క్షేత్రస్థాయిలో తనిఖీలు కనిపించడం లేదని ఆరోపిస్తున్నారు. గ్రామాల్లో బెల్ట్ షాపులు బహిరంగంగానే



కొనసాగుతున్నా సంబంధిత అధికారులు పట్టించుకోవడం లేదని విమర్శిస్తున్నారు. యువత భవిష్యత్తును నాశనం చేస్తున్న అక్రమ మద్యం విక్రయాలపై ప్రత్యేక దృష్టి సారించి కఠిన చర్యలు తీసుకోవాలని ప్రజలు డిమాండ్ చేస్తున్నారు.

# గుంపెల్లగూడెంలో సీసీ రోడ్డు నిర్మాణానికి శ్రీకారం

**- గ్రామాభివృద్ధిలో మరో ముందడుగు**



**కారేపల్లి, ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్):** కారేపల్లి మండలం గుంపెల్లగూడెం గ్రామంలో అంతర్గత సీసీ రోడ్డు నిర్మాణ పనులకు గురువారం శ్రీకారం చుట్టారు. గ్రామాభివృద్ధికి ప్రాధాన్యత ఇస్తూ సర్పంచ్ కృష్ణవేణి, వీరబాబు ఆధ్వర్యంలో పనులను ప్రారంభించారు. గ్రామంలో మెరుగైన మౌలిక వసతులు కల్పించడం, ప్రజలకు మెరుగైన రాకపోకల సౌకర్యం అందించడమే లక్ష్యంగా ఈ పనులు చేపట్టినట్లు నిర్వాహకులు తెలిపారు. సీసీ రోడ్డు నిర్మాణంతో వర్షాకాలంలో బురద సమస్య తగ్గి ప్రజలకు ప్రయోజనం చేకూరనుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో ఉపసర్పంచ్ శంకర్, వార్డు సభ్యులు, గ్రామ పెద్దలు పాపారావు, చారి, మాల్సూర్, మియాపూర్ శ్రీను, రామకృష్ణ, లక్ష్మీనర్సయ్య చారి, సాయి, ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు. గ్రామంలో మౌలిక వసతుల కల్పనకు చేపడుతున్న అభివృద్ధి పనులను గ్రామస్థులు స్వాగతించారు. ఇదే తరహాలో మరిన్ని అభివృద్ధి కార్యక్రమాలు కొనసాగించాలని ఈ సందర్భంగా కోరారు.

# నిక్కచ్చైన కమ్యూనిస్టు నాయకుడు అబ్దుల్ రహిమాన్

**- ప్రజా చైతన్య మార్పును కోరుకున్న నాయకుడు అబ్దుల్ రహిమాన్- భూక్య వీరభద్రం**

**- సిపిఎం పార్టీ లో చివరిదాకా పోరాడిన నాయకుడు అబ్దుల్ రెహమాన్ - బొంతు రాంబాబు**




**వైరా, ఆగస్టు 6,( భద్రాద్రి న్యూస్) :** వైరా నియోజకవర్గ మండల పాలడుగు గ్రామ సిపిఐ (ఎం) సీనియర్ నాయకుడు, ప్రజా ఉద్యమ నాయకుడు షేక్ అబ్దుల్ రహిమాన్ సంస్మరణ సభ సిపిఐ (ఎం) సీనియర్ నాయకులు వనమా చిన్న సత్యనారాయణ అధ్యక్షతన గురువారం పాలడుగు గ్రామంలో జరిగింది. ఈ కార్యక్రమానికి సిపిఐ (ఎం) వైరా డివిజన్ కార్యదర్శి భూక్య వీరభద్రం, జిల్లా నాయకులు బొంతు రాంబాబు, దేవేంద్ర, ఝాన్సీలు రహీం చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈ సందర్భంగా భూక్య వీరభద్రం మాట్లాడుతూ పాలడుగు గ్రామంలో, మండలంలో పార్టీ నిర్మాణంలో అనేక నిర్బంధాలను, ఒ దుదుడులను అధికమించి పార్టీని బలోపేతం చేయటంలో ఎనలేని కృషి చేసిన కరుడుగట్టిన, కమ్యూనిస్టు యోధుడు అబ్దుల్ రహీం అని, కొనియాడారు. సిపిఐ (ఎం) పార్టీ ఆవిర్భావం నుండి జీవితాంతం వరకు పార్టీలోనే కొనసాగిన ఉత్తమ కమ్యూనిస్టు నాయకుడు అని అన్నారు. కార్మికులు, కర్షకులు, పేదలు, బిక్కులు, వ్యవసాయ కార్మికులు, కర్షకుల సమస్యల పరిష్కారం కోసం జరిగిన అనేక పోరాటాలలో, ఉద్యమాలలో పాల్గొని, సమస్యల సాధనలో ప్రజలను సమీకరించి ఉద్యమాలు నడిపారని, అబ్దుల్ రహీం చూపిన ఆసియా బాటలోనే పనిచేయటమే అబ్దుల్ రహిమాన్ కి మనం ఇచ్చే ఘనమైన నివాళి అని అన్నారు. కేంద్ర ప్రభుత్వం అనుసరిస్తున్న రైతు కార్మిక వ్యవసాయ విధానాలకు వ్యతిరేకంగా పోరాడాలని ఆయన పిలుపునిచ్చారు. అదేవిధంగా ఆగస్టు 15న జరిగే జైలు భరో కార్యక్రమానికి రైతులు, వ్యవసాయ కార్మికులు అధిక సంఖ్యలో జైల్ భరో కార్యక్రమాన్ని జయప్రదం చేయాలని శ్రేణులకు పిలుపునిచ్చారు. ఈ సంస్మరణ సభలో సిపిఎం జిల్లా కార్యదర్శి వర్గ సభ్యులు బొంతు రాంబాబు, సిపిఐ(ఎం) వైరా మండల కార్యదర్శి బాణాల శ్రీనివాసరావు పాల్గొని మాట్లాడుతూ పాలడు గ్రామంలో సిపిఐ (ఎం ) పార్టీని ఉన్నతంగా నిలపడంలో దివంగత షేక్ అబ్దుల్ రహిమాన్ పాత్ర మరువలేనిది, ముఖ్యమైనది అని ప్రజా సమస్యల సాధన పోరాట ఉద్యమంలో భూస్వాములకు, పేదలకు మధ్య ఘర్షణలు పేదల పక్షాన నిలబడి పోరాటాలు చేసిన మహా నాయకుడు అని, అబ్దుల్ రెహిమాన్ ఇటీవల కాలంలో అనారోగ్యంతో ఆకస్మికంగా మరణించడం సిపిఐ( ఎం ) పార్టీకి తీరని లోటు అని, వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతిని,సంతాపాన్ని తెలియజేశారు వారి ఆశయాలను ముందుకు తీసుకుపోవటమే సిపిఎం పార్టీ శ్రేణుల ప్రధాన కర్తవ్యం అని అన్నారు. ఈ కార్యక్రమంలో సిపిఎం జిల్లా నాయకులు దేవేంద్ర, పారుపల్లి ఝాన్సీ, డివిజన్ నాయకులు తోట నాగేశ్వరరావు, తూము సుధాకర్, బాజోజు రమణ, బాణాల వెంకటరావమ్మా, ఐద్వా నాయకురాలు తాళ్లపల్లి విజయ, గ్రామ శాఖ కార్యదర్శి ఎస్.కె మజీద్బీ, షేక్ రహనా, షేక్ సైనా బి, కుటుంబ సభ్యులు షేక్ సుభాని, రఫీ తదితరులు పాల్గొన్నారు.

# కారేపల్లి సమస్యల పరిష్కారంపై ప్రత్యేక దృష్టి పెట్టాలి

**- సీపీఎం వైరా డివిజన్ నేత కొండబోయిన ఉమావతి**



**కారేపల్లి, ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్ రాములు ):**
సింగరేణి మండల కేంద్రం కారేపల్లిలో నెలకొన్న మౌలిక సదుపాయాల సమస్యల పరిష్కారంపై పంచాయతీ పాలకవర్గం ప్రత్యేక దృష్టి సారించాలని సీపీఎం వైరా డివిజన్ కమిటీ సభ్యురాలు కొండబోయిన ఉమావతి కోరారు. గురువారం కారేపల్లి సీపీఎం శాఖ సమావేశం సీనియర్ నాయకుడు తలారి దేవప్రకాష్ అధ్యక్షతన నిర్వహించారు. ఈ సందర్భంగా ఉమావతి మాట్లాడుతూ కారేపల్లిలో డ్రైనేజీలు, రహదారులు, వీధి దీపాలు, విద్యుత్, తాగునీరు, పారిశుధ్య సమస్యలు ప్రజలను తీవ్ర ఇబ్బందులకు గురిచేస్తున్నాయని అన్నారు. ప్రజల ఇబ్బందులను దృష్టిలో ఉంచుకుని పంచాయతీ పాలకవర్గం తక్షణ చర్యలు చేపట్టాలని సూచించారు. సినిమా హాల్, పాత డీబీ సెంటర్, ఇమ్మడి బజార్ ప్రాంతాల్లో విద్యుత్ తీగలు ప్రమాదకరంగా వేలాడుతున్నాయని, ప్రమాదాలు జరగకముందే మరమ్మతులు చేపట్టాలని అన్నారు. స్థానికంగా విద్యుత్ లైన్‌మ్యాన్ లేకపోవడంతో విద్యుత్ సరఫరాలో తరచూ అంతరాయాలు ఏర్పడుతున్నాయని పేర్కొన్నారు. కారేపల్లిలోని అన్ని వీధుల్లో సీసీ రహదారులు, పక్క కాలువలు నిర్మించాలని, బస్టాండ్ సెంటర్‌లో అసంపూర్తిగా ఉన్న నిర్మాణ పనులను పూర్తి చేసి నిరుపయోగంగా ఉన్న మరుగుదొడ్లను ప్రజల వినియోగంలోకి తీసుకురావాలని కోరారు. నివాస ప్రాంతాల్లోని ఖాళీ స్థలాల్లో నీరు నిల్వ ఉండటంతో దోమలు విస్తరిస్తున్నాయని, అపరిశుభ్ర వాతావరణం కారణంగా ప్రజలు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని తెలిపారు. పంచాయతీలో నెలకొన్న సమస్యల పరిష్కారానికి సర్పంచ్, పాలకవర్గం, పంచాయతీ కార్యదర్శి సమన్వయంతో చొరవ చూపి చర్యలు చేపట్టాలని ఉమావతి విజ్ఞప్తి చేశారు. ఈ సమావేశంలో సీపీఎం శాఖ కార్యదర్శి అన్నారపు కృష్ణ, నాయకులు ముండ్ల ఏకాంబరం, ఇల్లంగి పిచ్చయ్య, పాసిన్ని నాగేశ్వరరావు, షేక్ బందేలు, రాయమల్లు, ముక్కా సీతారాములు, మహమ్మద్, పాషా తదితరులు పాల్గొన్నారు.

# తెలంగాణ సిద్ధాంతకర్త ఆచార్య జయశంకర్ కు ఘన నివాళులు

**- జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించిన మున్సిపల్ చైర్మన్ డాక్టర్ కాపా చంద్రకళ**

**- డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ త్యాగం తెలంగాణ ప్రజలు మరువలేనిది - కాపా చంద్రకళ**



**వైరా, ఆగస్టు 6, (భద్రాద్రి న్యూస్)** వైరా నియోజకవర్గ పట్టణ మున్సిపాలిటీ లో గురువారం మున్సిపల్ చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ, మురళి కృష్ణ మున్సిపల్ కమిషనర్ రామచంద్రరావులు మున్సిపాలిటీ ఆఫీసులో జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించి స్మరించుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం, త్యాగం, చిరస్మరణీయమని, మొక్కవోని దీక్షతో, సాహసోపేత పోరాటంతో ప్రత్యేక తెలంగాణ రాష్ట్రాన్ని సాధించారని, ప్రొఫెసర్ డాక్టర్ కొత్తపల్లి జయశంకర్ జీవితం తెలంగాణ ప్రజలకు అంకితం చేశారని, ఒక వ్యక్తి ఎంతటి మార్పుకు అయినా కారణం కావచ్చు అని నిరూపించే మహోన్నత ఉదాహరణ అని, తెలంగాణ చరిత్రలో ఆయన స్థానం శాశ్వతమని, తెలంగాణ రాష్ట్ర ఆవిర్భావానికి ప్రొఫెసర్ జయశంకర్ అందించిన సిద్ధాంత బలం అందరికీ ఆదర్శమని, ఆయన త్యాగాలను గుర్తు చేసుకొని తెలంగాణ అభివృద్ధికి తోడ్పాటు అందించటమే జయశంకర్ కు మనం అందించే నిజమైన ఘన నివాళి అని చైర్ పర్సన్ డాక్టర్ కాపా చంద్రకళ అన్నారు. ఈ కార్యక్రమంలో మేనేజర్ సుధీర్, మున్సిపల్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

# కొత్తలింగాల లో ఘనంగా ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలు



**కామేపల్లి,ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్):** తెలంగాణ రాష్ట్ర సిద్ధాంత కర్త, ఆచార్య ప్రొఫెసర్ జయశంకర్ జయంతి వేడుకలను కామేపల్లి మండల బిఆర్ఎస్ (టిఆర్ఎస్) పార్టీ ఆధ్వర్యంలో గురువారం ఘనంగా నిర్వహించారు. మండల పరిధిలోని ప్రసిద్ధ పుణ్యక్షేత్రం కొత్తలింగాల కోట మైసమ్మ తల్లి ఆలయ ప్రాంగణంలో ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ పార్టీ ప్రజాప్రతినిధులు, మండల ముఖ్య నాయకులు జయశంకర్ చిత్రపటానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ప్రత్యేక తెలంగాణ రాష్ట్ర సాధనలో, తెలంగాణ భావజాలాన్ని ప్రజల్లోకి తీసుకెళ్లడంలో జయశంకర్ చేసిన కృషిని,ఆయన అందించిన మార్గదర్శకత్వాన్ని నాయకులు ఈ సందర్భంగా స్మరించుకున్నారు. ఈ కార్యక్రమంలో మండల నాయకులు అంతోటి అచ్చయ్య, సామ మోహన్ రెడ్డి, మూడు కృష్ణ ప్రసాద్,అజ్మీరా రాజు,కాట్రాల రాంబాబు,అజ్మీర కుమార్ నాయక్, ఆదూరి ప్రసాద్, కన్నమాల రాంబాబు,పాలెం మధు,గడ్డం వెంకటేశ్వర్లు,చల్లా రమేష్, లింగన్నబోయిన చందు,గూగులోత్ కిషన్ తో పాటు జాస్తి పల్లి సర్పంచ్ ధరావత్ నాగమణి, బర్లగూడెం సర్పంచ్ మాలోత్ కిషన్, ఇతర స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ కార్యకర్తలు పెద్ద సంఖ్యలో తదితరులు పాల్గొన్నారు.

# సింగరేణిలో ముమ్మర పారిశుద్ధ్య పనులు

**గ్రామాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దడమే లక్ష్యం: సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ)**









**సింగరేణి, ఆగస్టు 6( భద్రాద్రి న్యూస్ రాములు):** గ్రామాన్ని పరిశుభ్రంగా, సుందరంగా తీర్చిదిద్దే లక్ష్యంతో సింగరేణి గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో గత వారం రోజులుగా విస్తృత పారిశుద్ధ్య పనులు కొనసాగుతున్నాయి. గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) ఆధ్వర్యంలో వీధుల వారీగా గ్రామపంచాయతీ సిబ్బంది, కూలీలతో కలిసి డ్రైనేజీల శుభ్రపరిచే పనులు, రహదారుల వెంట పెరిగిన పొదలు, చెట్ల తొలగింపు చేపడుతున్నారు. విద్యుత్ తీగలకు అడ్డుగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించి ప్రమాద నివారణ చర్యలు చేపట్టారు. ఎన్నో సంవత్సరాలుగా నిరుపయోగంగా ఉన్న బందేలదొడ్డిని జేసీబీతో శుభ్రపరచి తిరిగి వినియోగంలోకి తీసుకువచ్చారు. అంబేద్కర్ నగర్‌లోని అన్ని రహదారుల ఇరువైపుల పేరుకుపోయిన చెత్తను తొలగించడంతో పాటు విద్యుత్ తీగలకు అడ్డంగా ఉన్న చెట్ల కొమ్మలను తొలగించారు. ప్రధాన రహదారుల వెంట బ్లీచింగ్ చల్లి పారిశుద్ధ్య చర్యలు చేపట్టారు. రానున్న బోనాల పండుగను దృష్టిలో ఉంచుకుని ముత్యాలమ్మ ఆలయానికి వెళ్లే మార్గాన్ని పరిశుభ్రంగా తీర్చిదిద్దుతున్నారు. ఈ సందర్భంగా స్థానిక బర్రెలు, గొర్రెల కాపరులతో ప్రత్యేక సమావేశం నిర్వహించి గ్రామ పరిశుభ్రత పరిరక్షణలో వారి సహకారం అందించాలని సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) కోరారు. అనంతరం గ్రామంలోని అన్ని బజార్లలో కలుపు మందు పిచికారీతో పాటు బ్లీచింగ్ కార్యక్రమాలు చేపట్టనున్నట్లు తెలిపారు. గ్రామాన్ని పరిశుభ్రంగా, ఆరోగ్యవంతంగా తీర్చిదిద్దేందుకు ప్రజల సహకారం, సూచనలు ఎంతో అవసరమని సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ) విజ్ఞప్తి చేశారు.

# వర్షాకాలంలో అంటువ్యాధుల పట్ల ప్రజలు అప్రమత్తంగా ఉండాలి

**- కామేపల్లి మండల కాంగ్రెస్ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు పిలుపు**



**కామేపల్లి,ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్):** వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వేగంగా వ్యాపించే అవకాశం ఉన్నందున మండల ప్రజలందరూ తగిన ఆరోగ్య జాగ్రత్తలు తీసుకోవాలని కామేపల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు కోరారు. వర్షాల వల్ల పరిసరాల్లో నీరు చేరి మలేరియా, డెంగ్యూ, టైఫాయిడ్,కలరా, విరోచనాలు వంటి ప్రమాదకర వ్యాధులు వ్యాపించే ప్రమాదం ఉందన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... ప్రజలు తమ ఇంటి పరిసరాలలో ఎక్కడా నీరు నిల్వ ఉండకుండా చూసుకోవాలని, చెత్తను నిబంధనల ప్రకారం చెత్తకుండీల్లోనే వేయాలని సూచించారు.కాచి చల్లార్చిన నీటిని మాత్రమే తాగాలని, దోమల నివారణకు దోమతెరలు వాడాలని కోరారు. ఆహారం తినేముందు సబ్బుతో చేతులను శుభ్రంగా కడుక్కోవాలని, వేడిగా ఉన్న తాజా ఆహారాన్ని మాత్రమే తీసుకోవాలని చెప్పారు. ?ఏదైనా జ్వరం,దగ్గు లేదా విరోచనాలు వంటి లక్షణాలు కనిపిస్తే నిర్లక్ష్యం చేయకుండా వెంటనే సమీపంలోని ప్రభుత్వ ఆరోగ్య కేంద్రాన్ని సంప్రదించి వైద్య సహాయం పొందాలని ఆయన విజ్ఞప్తి చేశారు.ప్రజా ప్రభుత్వం - ప్రజల ఆరోగ్యమే మహాభాగ్యం'అనే ఆశయంతో అందరూ పరిశుభ్రతను పాటించాలని రాంబాబు పేర్కొన్నారు.

# సాతానిగూడెంలో కాంగ్రెస్ గ్రామ శాఖ అధ్యక్షుడిగా సత్తి వీరబాబు ఏకగ్రీవ ఎన్నిక



**?కామేపల్లి,ఆగస్టు 6 (భద్రాద్రి న్యూస్):-** కామేపల్లి మండల పరిధిలోని సాతాని గూడెం గ్రామంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు గుజ్జర్లపూడి రాంబాబు గ్రామ సర్పంచ్ రెడ్యా నాయక్ ఆధ్వర్యంలో పార్టీ , గ్రామ శాఖ అధ్యక్షుడు ఎన్నిక నిర్వహించారు. ఈ సమావేశంలో సాతానిగూడెం కాంగ్రెస్ గ్రామ శాఖ నూతన అధ్యక్షుడిగా సత్తి వీరబాబును ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు.

?ఈ సందర్భంగా రాంబాబు మాట్లాడుతూ... నూతన అధ్యక్షుడు పార్టీ బలోపేతానికి, గ్రామాభివృద్ధికి శ్రమించాలని కోరారు. ప్రభుత్వ సంక్షేమ పథకాలను ప్రజలకు చేరవేస్తూ, స్థానిక సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు. తనపై ఉంచిన నమ్మకంతో బాధ్యతలు అప్పగించినందుకు నాయకులకు, కార్యకర్తలకు సత్తి వీరబాబు ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో స్థానిక కాంగ్రెస్ నాయకులు, కార్యకర్తలు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.